# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 02-02-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:48 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### పనిచేసే వారికి పట్టం..

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు.



### బడ్జెట్ వేళ బంగారం, వెండి
# 'క్రాష్'

- ఒక్కరోజే 6 శాతం పతనం
- ఎంసీఎక్స్‌లో లోయర్ సర్క్యూట్‌ను తాకిన పసిడి, వెండి ధరలు
- అంతర్జాతీయ మార్కెట్‌లో దశాబ్దాల కాలంలోనే అతిపెద్ద పతనం

హైదరాబాద్,ఫిబ్రవరి1,(నిజం చెప్తుతాం)
బడ్జెట్ రోజున సాధారణంగా మార్కెట్లు ఊగిసలాటలో ఉంటాయి, కానీ ఈసారి బంగారం, వెండి ధరలు పాతాళానికి పడిపోవడం ఇన్వెస్టర్లను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఆదివారం ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ. 1.4 లక్షలకు పడిపోగా, వెండి కిలోకు రూ. 2.74 లక్షల స్థాయికి చేరుకుంది.

### రికార్డు స్థాయిలో రూ.12.2 లక్షల కోట్ల మూల
# ధన వ్యయం



ప్రభుత్వ మూలధన వ్యయాన్ని రికార్డు స్థాయిలో రూ. 12.2 లక్షల కోట్లకు పెంచారు. ఇది జీడీపీలో 4.4 శాతంతో గడిచిన పదేళ్లలో అత్యధికం. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడుల కోసం ఇచ్చే ప్రత్యేక సహాయాన్ని 23% పెంచి రూ. 1.85 లక్షల కోట్లకు చేర్చారు.

- వార్షిక బడ్జెట్ సమర్పించిన నిర్మలా సీతారామన్
- ఏడు కొత్త హై-స్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదన
- వ్యవసాయం, గ్రామీణ మహిళా సాధికారతకు కీలక పథకాలు
- దివ్యాంగులు, మానసిక ఆరోగ్యం కోసం కొత్త కార్యక్రమాలు
- 4.4 శాతంగా ద్రవ్యలోటును కొనసాగిస్తూ ఆర్థిక క్రమశిక్షణకు కట్టుబాటు
- రోడ్డు ప్రమాద బాధితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించే లక్ష్యం
- ఈ వడ్డీపై టీడీఎస్ కూడా రద్దు చేస్తున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1,(నిజం చెప్తుతాం)
ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్, దేశ వృద్ధిని వేగవంతం చేయడం, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, సమ్మిళిత అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా రూపుదిద్దుకుంది. గత దశాబ్ద కాలంగా సాధించిన స్థిరమైన ఆర్థిక ప్రగతిని కొనసాగిస్తూ, తయారీ, మౌలిక సదుపాయాలు, ఇంధన భద్రత, సామాజిక సంక్షేమం వంటి కీలక రంగాలను బలోపేతం చేసే దిశగా ఈ బడ్జెట్‌లో సంస్కరణలు, పెట్టుబడులను జోడించారు. యువత ఆలోచనలకు పెద్దపీట వేస్తూ 'వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026' నుంచి వచ్చిన పలు సూచనలను బడ్జెట్ ప్రతిపాదనల్లో చేర్చడం విశేషం.కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితులకు, వారి కుటుంబాలకు భారీ ఊరట కల్పించే కీలక నిర్ణయం తీసుకుంది. మోటారు వాహన ప్రమాదాల్లో బాధితులకు లభించే పరిహారంపై వచ్చే వడ్డీకి పూర్తిస్థాయిలో ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.



### త్వరలో మూడో అతిపెద్ద
# ఆర్థిక వ్యవస్థగా భారత్

- 2047 మిషన్ లక్ష్యాల మేరకు బడ్జెట్ ప్రవేశపెట్టామన్న మోదీ
- 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బడ్జెట్ ఉందన్న ప్రధాని
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1,(నిజం చెప్తుతాం)
ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ బడ్జెట్‌ను 'అద్భుత అవకాశాల రహదారి'గా అభివర్ణించారు. ఈ బడ్జెట్ ద్వారా భారతదేశం ప్రయాణిస్తున్న 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్'కు కొత్త శక్తి, ఊపు లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేసేలా ఈ బడ్జెట్ ఉందని ఆయన అన్నారు.ఈ బడ్జెట్ చారిత్రాత్మకమైనదని, ఇది భారత 'నారీ శక్తి'కి బలమైన ప్రతిబింబమని ప్రధాని అన్నారు. "మహిళా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారు.



### బలూచిస్థాన్‌లో
# రక్తపాతం

- ఒకేసారి 12 నగరాలపై ఉగ్ర దాడులు.. 80 మంది మృతి!
- 70 మంది ఉగ్రవాదులు, 10 మంది జవాన్ల మృతి
- క్వెట్టా, గ్వాదర్ సహా కీలక ప్రాంతాల్లో బాంబుల మోత

ఇంటర్నెట్ డెస్క్,ఫిబ్రవరి1
పాకిస్థాన్‌లోని అతిపెద్ద ప్రావిన్స్ బలూచిస్థాన్‌లో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. శుక్రవారం రాత్రి మొదలైన ఈ దాడులు శనివారం వరకు కొనసాగాయి. క్వెట్టా, గ్వాదర్, మక్రాన్ వంటి 12 ప్రధాన పట్టణాల్లో భద్రతా బలగాలు, పోలీస్ స్టేషన్లు, సాధారణ పౌరులనే లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు.

### గద్దర్ అవార్డుల దరఖాస్తులకు
# గడువు పొడిగింపు

- గద్దర్ ఫిల్మ్ అవార్డుల (2025)దరఖాస్తుల సమర్పణ గడువును ఫిబ్రవరి 5వ తేదీ వరకు పొడిగించామన్న టీజీఎఫ్‌డీసీ
- ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా అప్లికేషన్లను తప్పనిసరిగా సబ్మిట్ చేయాల్సి ఉంటుందని వెల్లడి
- వరుసగా బ్యాంకు సెలవుల కారణంగా గడువు పొడిగింపు




హైదరాబాద్,ఫిబ్రవరి1,(నిజం చెప్తుతాం)
తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల (2025)దరఖాస్తుల సమర్పణ గడువును ఫిబ్రవరి 5వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్‌డీసీ) తెలిపింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమాన్ని ఈసారి మరింత ముందుగానే నిర్వహించేందుకు ఎఫ్‌డీసీ ఏర్పాట్లు చేస్తోంది. గత ఏడాది ప్రారంభమైన ఈ అవార్డుల నిర్వహణపై ప్రభుత్వం జనవరిలోనే కసరత్తు మొదలుపెట్టింది. గద్దర్ అవార్డులకు సంబంధించిన విధివిధానాలను ఖరారు,

### ఎక్సైజ్ కానిస్టేబుల్
# సౌమ్య మృతి..

- నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ సౌమ్య
- హైదరాబాద్‌లోని నిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన వైనం
- సౌమ్య మృతితో ఎక్సైజ్ శాఖలో విషాదఛాయలు
- సంతాపం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి1,(నిజం చెప్తుతాం)
గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ గాజుల సౌమ్య మృతి చెందారు. నిజామాబాద్‌లో ఇటీవల గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో ఆమెపై స్మగ్లర్లు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో ఆమెను హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, నిన్న రాత్రి ఆమె మృతి చెందారు. ఇటీవల నిజామాబాద్ నగర శివారులో అర్ధరాత్రి తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గంజాయి ముఠా హల్‌చల్ చేసింది. ఎక్సైజ్ సిబ్బందిని తప్పించుకునే ప్రయత్నంలో స్మగ్లర్లు తమ కారుతో ఎక్సైజ్ సిబ్బందిని ఢీ కొట్టారు.



### వైఎస్ఆర్ కడప జిల్లాలో 227
# గన్ లైసెన్సులు రద్దు

- ఎర్రచందనం స్మగ్లర్లు, కబ్జాదారులు, కిరాయి రౌడీలు, గూండాలకు లైసెన్స్‌లు ఇచ్చినట్లు ఆరోపణలు
- జిల్లాలో జారీ చేసిన మొత్తం 854 తుపాకీ లైసెన్స్‌లను సమగ్రంగా పరిశీలించిన అధికారులు

అమరావతి,ఫిబ్రవరి1,(నిజం చెప్తుతాం)
గత ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్ కడప జిల్లాలో ఇష్టానుసారంగా జారీ చేసిన గన్ లైసెన్సులపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఎర్రచందనం స్మగ్లర్లు, కబ్జాదారులు, కిరాయి రౌడీలు, గూండాలకు లైసెన్స్‌లు ఇచ్చినట్లు ఆరోపణలు రావడంతో సమగ్ర విచారణ చేపట్టి, 227 తుపాకీ లైసెన్స్‌లను ఉన్నతాధికారులు రద్దు చేశారు.

# భారత్‌కు 'ఎల్‌నినో' ముప్పు

- దేశంలో అనావృష్టి పరిస్థితులు ఏర్పడే ఛాన్స్
- పసిఫిక్ మహాసముద్రంలో మారుతున్న సమీకరణాలు
- రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం
- జులై నుంచి వర్షాలు తగ్గుతాయని అంచనా



ఇంటర్నెట్ డెస్క్,ఫిబ్రవరి1
దేశవ్యాప్తంగా ఈ ఏడాది వర్షాలు ముఖం చాటేసే ప్రమాదం కనిపిస్తోందని వాతావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమధ్య రేఖ ప్రాంతంలోని పసిఫిక్ మహాసముద్రంలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల 'ఎల్‌నినో' పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీని ప్రభావంతో భారత్‌లో అనావృష్టి (కరవు) ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎల్‌నినో బలపడవచ్చని ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి.

### నిరుద్యోగం, రైతుల కష్టాలను
# ప్రభుత్వం విస్మరించింది



- కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్.. వాస్తవాలను విస్మరించారన్న రాహుల్
- స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్
- ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
- మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1,(నిజం చెప్తుతాం)
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు.ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు.

# కేసీఆర్ ని విచారించడం అంటే తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని విచారించినట్టే





## - బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ - భూక్యా జాన్సన్ నాయక్

జన్నారం,ఫిబ్రవరి 01,(నిజం చెపుతాం న్యూస్ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇచ్చి విచారించడం తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి నిందించినట్లే అని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తీవ్రంగా ఖండించారు.ఈరోజు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సిట్ విచారణకు హాజరవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈరోజు ఖానాపూర్ నియోజకవర్గం కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నల్ల జెండాలు నల్ల బ్యాడ్జిలు ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లిన రేవంత్ రెడ్డి,తన వ్యక్తిగత కక్షను తీర్చుకునే విధంగా కేసీఆర్ పై వారి కుటుంబ సభ్యులపై ఏదో ఒక కేసు మోపుతూ వారిని జైలుకు పంపాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కక్ష సాధింపు చర్యలలో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తెచ్చారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,420 హామీలను అమలు చేయాలని ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంటే,ఆ పోరాటం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా ఈ ఫోన్ ట్యాపింగ్ కేసును ముందుకు తెచ్చారని అన్నారు.రాష్ట్ర ప్రజలంతా ఈ రాజకీయ నాటకాన్ని గమనిస్తున్నారని స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో తప్పకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని నోటీసులు ఇచ్చినా,బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజల పక్షాన కొట్లాడుతూనే ఉంటుంది,ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.వ్యక్తిగత కక్షతోనే ఇప్పటి వరకు కేటీఆర్ కి,హరీష్ రావుకి, సంతోష్ రావుకి నోటీసులు ఇవ్వడం జరుగుతుండటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని పేర్కొన్నారు.ఇలాంటి దమనకాండలకు బీఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని,తెలంగాణ ప్రజల హక్కుల కోసం ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని భూక్యా జాన్సన్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదురుకునే దమ్ము లేక అక్రమ కేసులు

గుడిహత్నూర్, జనవరి 2 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)
బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు, అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు..
తెలంగాణ జాతీ పీత కెసిఆర్ పై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా గుడిహత్నూర్ మండల బి అర్ ఎస్ పార్టీ తరుపున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది...
ఈ సందర్భంగా బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ..
ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన పరిపాలన వైపాళ్యలను దాచి పెట్టేందుకు కెసిఆర్ పై తప్పుడు కేసులు పెడుతూ నోటీసులు జారీ చేస్తూ రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతోందని త్రివ్రంగా విమర్శించారు..
కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన, అభివృద్ధి సంక్షేమ ఫలితాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధమైన చర్యలకు దిగుతోందని అన్నారు..
ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదని..
రాష్ట్ర ప్రజల తరుపున ఎప్పటికి పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు...




ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ సంజీవ్ ముండే,
మాజీ గ్రామ సర్పంచ్ పవార్ రవి నాయక్,
మాజీ ఎంపీటీసీ లు, మరియు
మండలశీలోని ఆయా గ్రామాల సర్పంచులు..
ఇమ్రాన్ లాల, .రాథోడ్ ప్రతాప్, జాదవ్ కరుణ భీంరావ్ నాయక్,
జాదవ్ జితేందర్, హబీబ్ ఖాన్,
ఉపసర్పంచ్ లు అరుగుల సంతోష్ గౌడ్, గులే సురేష్, అలీం ఖాన్,
కొత్తూరీ రవి, మరియు
సీనియర్ నాయకులు, జంగు పటేల్ తదితరులు, పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

గుడిహత్నూర్, జనవరి 2 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారీ చేరికలతో దూసుకుపోతూ, వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతోందిగుడిహత్నూర్ మండల కేంద్రంలోని సాయి బాబా మందిరం ఆవరణలో జరిగిన చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. గుడిహత్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆడే షీలా, ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, సమక్షంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, నాయకత్వంలో మండల సామాజిక కార్యకర్త ఆడే జైపాల్, వారితోపాటు ముగ్గురు ఉప సర్పంచ్ లతో దాదాపు 100 మంది యువకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో కలిసి కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీలోనే యువకులకు మంచి అవకాశాలు లభిస్తాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజాపాలనలో ప్రతి పల్లెలో ప్రజలు ఆనందంగా ఉన్నారు. సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతోంది. ఈ రోజు



పార్టీలో చేరిన ఆడే జైపాల్ గారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుంది. ఆయనకు మంచి భవిష్యత్ ఉందని, పార్టీ తరఫున మేమంతా అండగా ఉంటామని" తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా,మాజీ జడ్పీటీసీ మాస్కే మాధవ్,సీనియర్ నాయకులు బాలాజీ పటేల్,అంకతి రవి,అధ్యక్షుడు మల్యాల కరుణాకర్, రోహిత్, సాసనే మాధవ్,కరడ్ బ్రహ్మానంద్,జెలేందర్,దౌలత్ రావు,శ్రీకర్ గౌడ్,యండి సద్దాం,సమీర్,యువజన మండల అధ్యక్షుడు విష్ణుకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో భీమన్న జాతర వేడుకలు



## - కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు

ఫిబ్రవరి 1 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం
మామడ మండల్ దిమ్మదుర్తి గ్రామము భీమన్న జాతర ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి హాజరయ్యారు. గ్రామస్తులు, నాయక్ పోడ్ కులస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భీమన్న దేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌పై 'సిట్' వేధింపులకు నిరసన - జన్నారం మండల కేంద్రంలోగులాబీ శ్రేణుల భారీ ఆందోళన





జన్నారం,ఫిబ్రవరి 01,(నిజం చెపుతాం న్యూస్)బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని 'సిట్' విచారణ పేరుతో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందని ఆరోపిస్తూ నేడు జన్నారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఫోన్ ట్యాపింగ్ కేసు సాకుతో కేసీఆర్ ఇబ్బందులకు గురిచేయడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి గుర్రం రాజారామ్ రెడ్డి,సులవ జనార్ధన్ మండిపడ్డారు.నేడు మధ్యాహ్నం 3 గంటలకు కేసీఆర్ నివాసంలో సిట్ విచారణ జరగనున్న నేపథ్యంలో,ఉదయం నుండే మండల కేంద్రానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు."కేసీఆర్ పై కక్షసాధింపు ఆపాలి","సిట్ విచారణ – రాజకీయ కుట్ర", "జై తెలంగాణ – జై కేసీఆర్" అంటూ మండల కేంద్రం దద్దరిల్లిపోయింది.మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు తెరలేపిందని స్థానిక నాయకులు విమర్శించారు.తెలంగాణ సాధించిన మహానాయకుడిని 71 ఏళ్ల వయసులో ఇలా ఇబ్బంది పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు ధ్వజమెత్తారు.రాజకీయ వేధింపులపై విమర్శలు నిరసనకారులు మాట్లాడుతూ.. "గతంలోనే సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు పార్టీ నేతలు సమాధానమిచ్చారు.ఇప్పుడు నేరుగా కేసీఆర్ ని టార్గెట్ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది.ఫామ్‌హౌస్‌లో విచారణ జరపాలని కోరినప్పటికీ,పంతానికి పోయి నంది నగర్ నివాసానికే రావాలని పట్టుబట్టడం వేధింపుల్లో భాగమే" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంతో మండల కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు.కేసీఆర్ కి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి నిరసనలు కొనసాగుతాయని పార్టీ శ్రేణులు హెచ్చరించాయి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సిటిమల భరత్,సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ సత్యం,మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జాడి గంగాధర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ రాములు నాయక్,సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్,బోర్లకుంట ప్రభుదాస్,తేజావత్ భరత్ నాయక్,జునుగురు మల్లయ్య,గట్టు మహేష్,ప్రేమ్ సింగ్,ఇప్ప మహేష్,కొండుకూరి ప్రశాంత్,కొండుకూరి రాజు,రాజు నాయక్,ఎల్లయ్య,హరీష్,అక్షయ్ కుమార్,మండల సోషల్ మీడియా అధ్యక్షులు జునుగురు గణేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో పేరు ఉండి గెలిచే అభ్యర్థులకు మాత్రమే పోటీచేసే అవకాశం ఉటుందని వివరించారు.

## బలరాం యాదవ్.

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం రాబోయే జి ఎచ్ ఎం సి ఎన్నికల్లో గెలుపు గుర్రాలనే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉంటుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , రాష్ట్ర పి ఏ సి ఛైర్మెన్ అరేకపుడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శ్రీ రామ్ నగర్ ఏ బ్లాక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బలరాం యాదవ్ 200మంది అనుచరులతో కలిసి మ్మెల్యే గాంధీ నీ కలిసి తనకు రాబోయే జి ఎచ్ ఎం సి ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పోటీచేసే వకాశం కాంగ్రెస్ అధిష్టానం చూస్తుందని తానే కేవలం ప్రతిపాదనలు చేసి పంపడం వరకే తన పాత్ర ఉంటుందని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవచేసే వారికి పార్టీ తప్పకుండ అవకాశం ఉస్తుందని అన్నారు. ఈ సారి ఎన్ని కల్లో పోటీచేసే అభ్యర్థుల శంఖ్య పెరుగుతుందని అన్నారు. ప్రజల్లో పేరు ఉండి గెలిచే అభ్యర్థులకు మాత్రమే పోటీచేసే అవకాశం ఉటుందని వివరించారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారికీ అందుబాటుల్లో ఉన్నా, గెలిచే ఎక్కువ అవకాశం ఉతుందని అన్నారు. నేను ఇస్తామని చెప్పిన అధిష్టానం ఒప్పుకోదని వారుకూడా సర్వే చేసుకుంటుందని వారి సర్వేలో ఎవరూ విజయం సాధిస్తారో వారికే



అవకాశం కల్పిస్టిండమి వివరించారు.... పని చేయండి ప్రజలకు అందుబాటుల్లో ఉంటూ వారి కష్టా సుఖల్లో భాగశాములు కావాలని సూచినవారు. జి ఎచ్ ఎం సి లో మాన్ని డివిజన్లు ల్ పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికలు మరో 6 నెలల సమయం ఉందని తెలిపారు. పార్టీ అన్ని విషయాలు పరిగణలోకి తీసుకోని గెలుపు గుర్రాలకే జి ఎచ్ ఎం సి ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బలరాం యాదవ్ అనుచరులు సుమారు 200 మంది అభిమానులతో శ్రీరామ్ నగర్ బ్లాక్ నుంచి భారీ కన్వాయ్ తో మ్మెల్యే గాంధీ స్వాగృహానికి తరలివెల్లారు. దారిపోడవున బలరాం యాదవ్ కు అనుకూలంగా నినాదాలు చేస్తుంవెల్లారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల ఫిబ్రవరి 01( నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో గత నెల 21న గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన పల్లెటి యాదయ్య కుటుంబానికి దాతలు సమకూర్చిన1,00116 రూపాయల క్రౌడ్ పండింగును బ్యాంకులో ఆయన సతీమణి యాదమ్మ పేరుమీద పిక్స్ డిపాజిట్ చేసిన బాండ్ ను ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు దాతలు అందజేసినట్టు గోవిందు శ్రీధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు గోవిందు నరేందర్, బన్నే యాదయ్య, ఉడుతల సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ ఉడుతల యాదయ్య,మాజీ సర్పంచ్ పల్లేటి యాదయ్య,పల్లేటి రాములు,పల్లేటి నరసింహ పులికంటి నరసింహ, పులి కంటి శ్రీరాములు,రోడ్డ మల్లయ్య, యాదవ



రెడ్డి,పాపిరెడ్డి, ఉడతల సర్వయ్య, తెలుగు చంద్రయ్య, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ శ్రేణుల నిరసన రాస్తారోకో

ఊర్కొండ ఫిబ్రవరి 1 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యమైన ఫోన్ టాపింగ్ కేసు పెట్టి కక్షపూరిత చర్యలకు పాల్పడుతుందని ఆరోపిస్తూ. ఆదివారం ఊరుకొండ మండల కేంద్రంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశానుసారం టిఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదానాలు చేశారు. జడ్చర్ల కోదాడ హైవేపై టిఆర్ఎస్ నాయకులు బేఠయించి రాస్తారోకో వాహనాలు పూర్తిగా నిలిచిపోయినాయి. టిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండల మాజీ ప్రజా ప్రతినిధులు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు. ఉపాధ్యక్షులు. టిఆర్ఎస్ సర్పంచులు. ఉప సర్పంచులు. వార్డ్ మెంబర్స్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు







# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

హుజూర్ నగర్ ఫిబ్రవరి 1 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలో ఆదివారం ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీఎన్‌టీయూసీ, టిఆర్ఎస్ టు యు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. లేబర్ కోడ్స్ పేరుతో కార్మికులకు ఉన్న హక్కులను హరిస్తూ, ఉద్యోగ భద్రతను దెబ్బతీస్తూ, వేతనాలు తగ్గించే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)ను నిర్వీర్యం చేయడం, నిధులు తగ్గించడం ద్వారా గ్రామీణ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతుండటం, ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తుండగా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా విధానాలు చేపడుతోందని అన్నారు. వెంటనే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, జీ రామ్ జీ స్కీం సహా కార్మిక వ్యతిరేక నిర్ణయాలను ఉ పసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని




నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్య నాయకులు బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఏఐటిసిమన కొండలు కొండలకు పోయిందాజిల్ల అధ్యక్షులు జడ శ్రీనివాస్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, . ఐ ఎన్ టి యు సి హుజుర్ నగర్ మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, గరిడేపల్లి మండల అధ్యక్షులు వల్లపుదాసు రాజు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సావిత్రి. పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, ప్రధాన కార్యదర్శి వీరబాబు, నాలెజ గోడమ్స్ యూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్న, జిల్లా నాయకులు కత్తుల రవీందర్, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, రాంమూర్తి. సిఐటియు నాయకులు, మల్లయ్య, పద్మ, నాగేశ్వరరావు, పర్వతాలు, అంజయ్య. టిఆర్ఎస్కెవి నాయకులు చలవాది సైదులు. టి ఎన్ టి యు సి నాయకులు గుండేబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# నిజం చెపుతాం ఎఫెక్ట్..






**స్పందించిన జిల్లా కలెక్టర్ మేల్కొన్న మాత్స్య శాఖ అధికారులు**

**-కలెక్టర్ ఆదేశాల మేరకు మేల్కొన్న జిల్లా మాత్స్య శాఖ అధికారులు**

**చివరకు 5 లక్షల రొయ్యులు ప్రాజెక్ట్ లో విడుదల**

**డిండి సర్పంచ్, ఉప సర్పంచ్ మత్స్య కారుల విజయం**

డిండి ఫిబ్రవరి 01, నిజంచెపుతాం :డిండి మండల కేంద్రము నందలి డిండి ప్రాజెక్ట్ లో రొయ్య పిల్లల పంపిణీలో అవినీతి కాంట్రాక్టర్ తో కుమ్మకైన అధికారులు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం జిల్లా పరిపాలనధికారి (కలెక్టర్) స్పందించాలి తక్షణమే అధికారులపై చర్యలు తీసుకోవాలి నిజంచెపుతాం కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ గారు జిల్లా మత్స్య శాఖ అధికారులు శనివారము రోజున 5 లక్షల రొయ్య పిల్లలు డిండి ప్రాజెక్ట్ విడుదల చెయ్యడము జరిగిందిగ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూమత్స్య కార్మికులకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమం చేశారు. కార్యక్ర మంలో భాగంగా డిండి మండల కేంద్రంలోని పురాతన కట్టడమైనా డిండి ప్రాజెక్ట్ ను నేటి విద్యాసాగర్ రావు గా పిలవబడే ప్రాజెక్టులో 5 లక్షల రొయ్య పిల్లలు, పిఎల్ 20 సైజ్ వదిలాల్సి ఉండంగా వాటిని లెక్కించగా కేవలం 15 -20 వేలు రొయ్య పిల్లలు మాత్రమే వదలడం జరిగింది. ఇటి విషయంపై నల్గొండ జిల్లా అధికారి ఏడీ రాజారాం నిలదీయగా.. 5 లక్షల రొయ్య పిల్లలు రావాల్సింది మంగళవారము 15 నుంచి 20వేలు మాత్రమే విడుదల చేశారు. మిగతావి త్వరలో వస్తాయని చేతులు దులుపుకోవడం జరిగింది. అది కారులు, మత్స్య శాఖ సొసైటీ కొద్దిమంది ముఖ్య మెంబర్లతో కలిసి 5 లక్షల పిల్లలు డిండి ప్రాజెక్టులో వదిలినట్లు తీర్మానం చేసుకోవడం జరిగింది. ప్రతిసారి ఇదేవిధంగా జరుగుతుందని మత్స్యశాఖ సొసైటీ కార్మికులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నత అధికారులు, కలెక్టర్ స్పందించి ఈ అవినీతిపరులపై అధికారుల పై చర్యలు తీసుకోవాలని నిజంచెపుతాం పత్రిక ప్రకటనలో తెలిపారు. తక్షణమే జిల్లా పరిపాలనధికారి స్పందించినందున డిండి ప్రాజెక్ట్ లో శనివారము రోజు 5 లక్షల రొయ్య పిల్లలు విడుదల చేశారు డిండి సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారికి, నిజంచెపుతాం పత్రిక విలేకరికి కృతకజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమములో డిండి సర్పంచ్ నల్లగంతుల రవి, ఉప సర్పంచ్ కౌసర్ రషీద్, గ్రామపంచాయతీ, మత్స్యశాఖ కార్మికులు, అమృత్ ముదిరాజ్, బల్మూరి తిర్పతయ్య, బల్మూరు రాజు, రాములు, సత్తయ్య, చంద్రయ్య, నూకం వెంకటేష్ ఆంజనేయులు, నూకం సాయిలు, సుధాకర్, భూషిపాక బాలయ్య తదితరు లు పాల్గొన్నారు.

# వికసిప్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ 2026





ఫిబ్రవరి 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ 2026 ను ప్రజల వరకు చేరవేసేందుకు కేంద్ర బడ్జెట్ ప్రచార్ అభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా నిర్మల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బడ్జెట్ 2026 ప్రత్యక్ష ప్రసారాన్ని రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్ బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేష్ రెడ్డి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ పుల్లారావు తో పాటు జిల్లా మండల పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు వీక్షించార

# కొయ్యలగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ స్వయంబు వర సిద్ది బుద్ది సమేత వినాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం

చౌటుప్పల్ రిపోర్టర్ వర్కాల రఘురామ్ పిబ్రవరి1 ( నిజం చెపుతాం)యాదాద్రి జిల్లాచౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలొ శ్రీ శ్రీ శ్రీ స్వయంబు వర సిద్ధి వినాయక దేవాలయంలొ స్వస్తిశ్రీ చంద్రమానేన విశ్వావసు నామ సం. ర ఉత్తరాయణం మాఘమాసం, బహుళ కృష్ణ పక్షం సంకష్ట చవితి సందర్బంగా దేవాలయంలొ విశిష్ట పూజ కార్యక్రమం నిర్వహించబడును. తేది 04-02-2026 బుధవారం ఉదయం గం. 5-30 ని.లకుస్వామి వారి పంచామృత అభిషేకాలు, అఖండ దీపారాధన స్వస్తి పుణ్యాహవచానం, అగ్ని ప్రతిష్ట యజ్ఞం ప్రారంభం మరియు సాయంత్రం గం. 5-00ల్ లకు స్వామి వారి చతుర్థి వ్రతం తేది:05-02-2026 గురువారం ఉ దయం స్వామి వారి అభిషేకాలు ఉదయం 11.00 గంటలకు అంకురార్పణ ఎదురు కోళ్లు మరియు శ్రీ సిద్ద బుద్ధి సమేత వినాయక



స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణలచే అత్యంత వైభవంగా నిర్వహించబడును. తదానంతరం అన్న ప్రసాద వితరణ నిర్విరామంగా కొనసాగించబడును.

# డిండి ప్రాజెక్ట్ లో రొయ్య పిల్లలు విడుదల

**4 లక్షల 60 వేల రొయ్య పిల్లలు విడుదల**

**ప్రశ్నించడంతోనే ఫలితం -- అమృత్ ముదిరాజ్**

డిండి ఫిబ్రవరి 01, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో దుందుబి నది ఉపనది డిండి ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన రొయ్య పిల్లల విడుదల కార్యక్రమంలో జరిగిన అవకతవకలను ప్రశ్నించడంతోనే మిగిలిన సుమారు 4.6 లక్షల రొయ్య పిల్లలను శనివారం రోజున విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా అమృత్ ముదిరాజ్ మాట్లాడుతూ"అవినీతిని ప్రశ్నిస్తేనే ప్రజలకు రావలసిన నిధులను,



హక్కులను కాపాడుకోగలుగుతాం. ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉ ంది" అని తెలిపారు.అలాగే తక్షణమే స్పందించి మిగిలిన రొయ్య పిల్లలను విడుదల చేసిన మత్స్య శాఖ రాష్ట్ర జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# యువతకు స్ఫూర్తిగా నిలిచే ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ భూమి పూజ - కొయ్యలగూడెం గ్రామంలో ఘనోత్సవం

**చౌటుప్పల్ రిపోర్టర్ : వర్కాల రఘురామ్**

**తేది : పిబ్రవరి 01 ఎ సమయం : ఉదయం 9:30**

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కరిమికొండ స్వప్న అశోక్ దంపతులచే పద్మ బ్రాహ్మణుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.విగ్రహ స్థాపన ద్వారా ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క ధైర్యం, దేశభక్తి, పరాక్రమం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ భారతదేశ చరిత్రలో గొప్ప వీరుడు ఆయన ధైర్యం దేశభక్తి యువతకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది. న్యాయం నిజాయితీతో ప్రజల పాలన ఎలా ఉ ండాలో ఆయన చూపించారు. అన్ని మతాలను సమానంగా గౌరవించడం ఆయన ప్రత్యేకత.కష్ట కాలంలోను ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని ఆయన జీవితం మనకు బోధిస్తుంది. శివాజీ మహారాజ్ జీవితం యువకులకు మారదర్శక దీపం అని యువతకు

తెలియజేస్తుంది.ఈ శంకుస్థాపన పూజ కార్యక్రమంలొ ఉప సర్పంచ్ జెల్ల పవన్ వార్డు సభ్యులు పిసికే సంజీవ కుమార్ గడ్డం అశోక్ ఏలే వరలక్ష్మి మాదూరి నగేష్ రచ్చ ఉపేందర్ మాజీ సర్పంచ్ గడ్డం నర్సింహ మాజీ ఎంపిటిసి జెల్లా పద్మ చేనేత సహకార సంఘం చైర్ పర్సన్ గడ్డం జయశంకర్ కొలను మధుసూదన్ గుర్రం రమాశంకర్ బోనగిరి కుమార్ పొట్టబత్తిని బాలరత్నం పాలది బిక్షపతి గుర్రం వెంకటేశ్వర్లు



గుర్రం మోహన్ రెడ్డి కర్నాటి విఠల్ చిలువేరు రమాశంకర్ వర్కాల రఘురామ్ కైరిమీకొండ అమర్నాథ్ ఇప్ప లక్ష్మణ్ చిలుకూరి నరహరి వడ్డేపల్లి నరసింహ వర్కాల ధనంజయ రవ్వ సంతోష్ కుమార్ మాచర్ల సంతోష్ కుమార్ గుర్రం సత్యనారాయణ నామని నరేష్ కుమార్ కొయ్యడ స్వామిగౌడ్ గుర్రం శీనువాస్ గడ్డం విశ్వనాథం సుర్కంటి మోహన్ రెడ్డి ఏల శ్రీనివాస్ వనం సురేందర్ ఎర్రగుంట నరసింహ ఏలే మురళి పొట్టబత్తిని కృష్ణ బడుగు కైలాసం అల్మాస్ పేట గౌతమ్ నారని భాస్కర్ పిల్లలమర్రి సాయి బైరు రమేష్ అవిరేణి పుండరీకం దొంత దినేష్ ఎర్రగుంట శ్రీకాంత్ ఉదరి ప్రసాద్ కైరంకొండ పాండు ఎర్రగుంట శంకర్ గుర్రం బబుల్ రెడ్డి గడ్డం బిక్షపతి పూజారులు మాచర్ల రామచంద్రం కొలను నరేందర్ ఈ భూమి పూజ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినందుకు గ్రామ సర్పంచ్ కరిమికొండ స్వప్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

# మదర్ డైరీ చెర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు.

తుర్కపల్లి, ఫిబ్రవరి 01(నిజం చెపుతాం) :నల్గొండ,రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ చైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి రెండవ సారి ఎన్నుకున్న సందర్భంగా వారిని దత్తయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో దానబోయిన బొందయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు,దానబోయిన నరేష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, ధ్యానబోయిన కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బిసివై పార్టీ పీఏసీ సభ్యుడిగా చిలకల శ్రీనివాస యాదవ్ -- కీలక నియామకం

చౌటుప్పల్ రిపోర్టర్ వర్కాల రఘురామ్ పిబ్రవరి 01 ( నిజం చెప్పుతాం)తెలంగాణ రాజకీయాల్లో భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) కీలక అడుగు వేసింది. పార్టీ తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (గ్రాజ) సభ్యుడిగా భువనగిరి జిల్లాకు చెందిన సీనియర్ సామాజిక నాయకుడు, విద్యావేత్త శ్రీ చిలకల శ్రీనివాస యాదవ్‌ను నియమిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, బీసీ ,బహుజన,బలహీన వర్గాల హక్కుల సాధన కోసం చూపిస్తున్న అంకితభావం, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లే నాయకత్వ లక్షణాలను గుర్తించి ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.విద్యా రంగంలో విశేష సేవలు అందించిన శ్రీ చిలకల శ్రీనివాస యాదవ్, అనేక విద్యాసంస్థలను స్థాపించి వేలాది మంది విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసిన వ్యక్తిగా సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. సామాజిక సేవతో పాటు రాజకీయ రంగంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, సమస్యలపై ధైర్యంగా స్వరం వినిపించే వ్యక్తిగా ఆయన పేరు గడించారు.ఈ సందర్భంగా శ్రీ చిలకల శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి తెలంగాణ పీఏసీ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో బిసివై పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాడే శక్తివంతమైన రాజకీయ వేదికగా తీర్చిదిద్దేందుకు తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.యువత, రైతులు, కార్మికులు, బీసీ మరియు బలహీన వర్గాల సమస్యలను నేరుగా పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తానని ఆయన ప్రకటించారు. ప్రజల గొంతుకగా, ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా ముందుకు సాగడమే తన లక్ష్యమని ఆయన ఉ ద్ఘాటించారు.ఈ నియామకం భువనగిరి జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలంగాణలో బిసివై పార్టీ రాజకీయ వ్యూహాలను మరింత బలపరిచే దిశగా ఈ నియామకం కీలక మలుపుగా మారనుందని పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.




# అటవీ అధికారులు పులి పాదముద్రలు కొలవడానికి సరిపోతున్నారు

తుర్కపల్లి, ఫిబ్రవరి 01(నిజం చెపుతాం) :రోజు దత్తయిపల్లి, ఇబ్రహీంపూర్, కోనాపూర్, మంచిరోనిమామిండ్ల గ్రామాల ప్రాంతంలో పులి సంచరిస్తూ ఉంది. గత కొన్ని రోజులుగా పశువుల పైన దాడి చేస్తూనే ఉంది. మన జిల్లాలో ఉన్న అటవీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఈ ప్రాంతంలో రోజు ఒక గ్రామంలో పులి, పశువులను చంపిందని పులి పాదముద్రలు ఉన్నాయని చెపితే. ఉదయం వచ్చి ఆ పాదముద్రలు పులివె... అని ధ్రువీకరిస్తున్నారు.కానీ దాన్ని పట్టుకోవడానికి మాత్రం పకడ్బందీ ప్రణాళికలు మాత్రం చేయడం లేదు. ఈ పులి ఈ ప్రాంతంలో తిరుగుతూ ఉదయానికల్లా సురక్షిత ప్రాంతానికి చేరుకుంటుంది. మళ్లీ రాత్రిపూట వేట ప్రారంభిస్తుంది. కొన్ని రోజులుగా పశువులతోనే సరిపోతుంది...... కానీ ఏదో ఒక రోజు మా ఊర్ల మీద,మనుషుల మీద దాడి చేసే అవకాశం కూడా ఉంది.... అలాంటి పరిస్థితి వచ్చే వరకు నిమ్మకు నీరేతనట్టు వ్యాహరిస్తారా.మా ప్రాణాలు కూడా కోల్పోవలా.ఈ జిల్లాలో ఉన్న అటవీ అధికారులు కేవలం వాటి పాదముద్రలు కొలవడానికి సరిపోతున్నారు... ఇప్పటికైనా ప్రభుత్వం,ఈ జిల్లాలోని అటవీ అధికారులు,మండలంలోని అటవీ అధికారులు,పోలీసులు సమన్వయంతో పని చేస్తేనే ఈ పులిని పట్టుకునే అవకాశం ఉందని.. మా గ్రామాలలో ని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించామని కోరుతున్నారు.



# దేవాలయ నూతన కలెండర్ ఆవిష్కరణ లో మాజి ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్.

తుర్కపల్లి, ఫిబ్రవరి 01(నిజం చెపుతాం) :మండలం లోని వాసాలమర్రి గ్రమ పరిధిలో గల పలుగుల మైసమ్మ దేవాలయం వద్ద దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ క్యాలండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా వాసాలమర్రి మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్,గ్రామ ఉపసర్పంచ్ జేరిపోతుల బాలనర్సయ్య హాజరు అయి మాట్లాటడుతూ.... మా గ్రామ శివారులో గల పలుగుల మైసమ్మ అమ్మవారు నమ్మకమైన అమ్మవారు అని.. మొక్కుకున్న వారి మొక్కులు తీరస్తుంది అని అన్నారు. అలాంటి అమ్మవారి పేరు తో కలెండర్ ఆవిష్కరించటం చాలా సంతోషం గా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు పలుగుల అవినాష్, దేవాలయ చైర్మన్ పలుగుల మహేందర్, వైస్ చైర్మన్ పలుగుల రజని కుమార్, పలుగుల



వెంకటేశ్వర్లు,పలుగుల రవీందర్,పలుగుల ప్రకాష్,పలుగుల శ్రీకాంత్,గోనె శ్రీనివాస్,గోనె సంజీవ,కలకొండ వెంకటాచారి,శ్రీపతి మల్లేష్, కొండ బాబు,బెజ్జనమైన నర్సింహులు, బెజ్జనమైన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి01,(నిజం చెబుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి అనంతరం పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ,రాసమల్ల యాదయ్య,చిలువేరు నరసింహ,బైకని నరేందర్ యాదవ్,అంతటి స్వామి గౌడ్,చిలివేరు జున్ను,అందె నరేష్ యాదవ్,నోముల నాగరాజు,ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.



# కేసీఆర్‌పై సిట్ విచారణను నిరసిస్తూ సాయి గూడెం గ్రామంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం





ఆలేరు ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై ఫోన్ ట్యాపింగ్ పేరిట కొనసాగుతున్న సిట్ విచారణను తీవ్రంగా నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ నేతృత్వంలో నిర్వహించగా పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు.నిరసనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన నాయకుడని అన్నారు.అలాంటి నాయకుడిపై తప్పుడు కేసులు పెట్టి వేధించడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దాడి చేయడమేనని వారు తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ సిట్ విచారణను నిలిపివేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా నిరసన చేపట్టి ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ ఉదరి రాములు,వార్డ్ మెంబర్ బండి పృథ్వి రాణి శ్రీనివాస్,మొగుళ్ల దేశాయిరెడ్డి,బీజని బాలురాజ్,ఇంజ రాజు,మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి,ముద్దేపాక లక్ష్మయ్య,పుట్ట పవన్,గోపు మహేందర్ రెడ్డి,ముద్దేపాక నరసయ్య,అంజద్, గంగాధరి సత్తయ్య, సంగీ స్వామి, కళ్లెం రవి, ముద్దేపాక శీను, ఆలేటి నరసయ్య, బొడ్డు మహేందర్, ముద్దేపాక రత్నాకర్, ముద్దేపాక నరేందర్, ముద్దేపాక కృష్ణ, మక్బూల్, ఎర్ర నాగేష్, గోవిందు బిక్షపతి, ముద్దేపాక కర్ణాకర్‌తో పాటు గ్రామస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసిఆర్ పై అక్రమ సిట్టుకు నిరసనగా ధర్నా

వలిగొండ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం)
కేటీఆర్ ఆదేశానుసారం పైళ్ళ శేఖర్ రెడ్డి పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ పట్టణ కేంద్రంలో కెసిఆర్ పై అక్రమ సిట్టు విచారణ కు నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ పదేండ్ల పాలనలో అభివృద్ధిలో సంక్షేమంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేటట్టు చేశాడు వీళ్లకు పరిపాలన చేతగాక కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కలిసి కెసిఆర్ పై కక్షపూరితంగా అక్రమ సిట్టు విచారణకు పిలవడం దుర్మార్గమైన చర్య అని రేవంత్ రెడ్డికి పరిపాలన చేతగాక ప్రజలకు ఇస్తామన్న 6 గ్యారంటీలను ఇవ్వకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చిల్లర రాజకీయాలు చేస్తూ కెసిఆర్ పై నిందలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి వంగాల వెంకన్న గౌడ్ మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు ఎండి అప్రోచ్ నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, కొండూరు వెంకటేశం



గౌడ్ , ఐటిపాముల ప్రభాకర్, సర్పంచులు రాపోలు గోపి, బుడిగె లింగస్వామి, ఆవుల నరసింహ, జడిగే బిక్షపతి, తిరుమలేష్, సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, పబ్బు వెంకటరమణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెల్లి శాంతి కుమార్, బలుగూరు నరేష్ రెడ్డి, పోలపాక సత్యనారాయణ, అసిరెడ్డి జనార్దన్ రెడ్డి, గంగారం రమేష్, కాసుల పెద్దలు, పబ్బు స్వామి, మల్లం నరేష్, నాగిళ్ల యాదగిరి, కూచిమల్ల నాగేష్, కడివేరి యాదగిరి, మొగిలిపాక రమేష్, చెవ్వ వెంకటేశం, శంకర్ రెడ్డి, పబ్బు బాలకృష్ణ, నీలం నరేందర్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా కొలనుపాకలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

ఆలేరు ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం)బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రాజకీయ వేధింపులకు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఇది విచారణ కాదని, ప్రతీకార చర్య అని, ఇది న్యాయం కాదని రాజకీయ దురుద్దేశంతో చేపట్టిన కుట్ర అని తీవ్రంగా విమర్శించారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకొని,రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు వంటి అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప విజనరీ నాయకుడు కేసీఆర్ గారని అన్నారు.అడ్డగోలు హామీలు, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే విచారణ పేరుతో కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడం అత్యంత కక్ష సాధింపు రాజకీయానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ



ప్రసాద్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు జంగా స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేష్, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బెదరబోయిన వెంకటేష్, భాషెట్టి రాజు, బొమ్మన ఉప్పలయ్య, వార్డు సభ్యులు తేరాల బాలశంకర్, బొంకూరి మల్లేశం, బల్లెపు సంపత్, నాయకులు గంధమల్ల రవి, చడా సురేందర్ రెడ్డి, ఒగ్గు శ్రీశైలం, బెదరబోయిన శంకరయ్య, ఎదునూరి భాస్కర్, అదేశ్, రాగం కర్ణాకర్, పుప్పాల మహేష్, సొంతం ప్రవీణ్, చీరబోయిన పరమేష్, జంగా రాములు, నిల మురళి, సొంటెం సాయి, ఆలేటి ధర్మారెడ్డి, చుక్కల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులుగా రాసమళ్ళ ముత్యాలు నియామకం

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి01,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం విశ్వహిందూపరిషత్ సంస్థాన్ నారాయణపురం నూతన మండల కమిటీ నియామకం ఆదివారం మండల కేంద్రంలో గల రామాలయంలో సమావేశం నిర్వహించి అనంతరం విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులుగా రాసమళ్ళ ముత్యాలు,మండల కార్యదర్శిగా సుర్వి రవి గౌడ్,బజరంగ్దళ్ నారాయణపురం మండలం కన్వీనర్ గా



నార్సింగ్ కిషోర్,కో కన్వీనర్ గా జక్కిడి సంజీవరెడ్డి,మండల గో రక్షణ ప్రముఖ్ ఈదుల రాకేష్,సహ ప్రముఖ్ గంజి సునీల్,సత్సంగ్ ప్రముఖ్ చిలుకూరి సాయికుమార్ ను నియమించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గరిషె శేఖర్.బజరంగ్దళ్ జిల్లా కోకన్వీనర్ గోగు రవి. నారాయణపురం మండల మాజీ అధ్యక్షులు,అయిత రాజుస్వామి పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

### కేసీఆర్ పై ఫోన్ ట్యాపింగ్ సిట్ విచారణ తెలంగాణ అస్తిత్వానికి అవమానం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్రి నరసింహ్మా

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి01,(నిజం చెపుతాం):చావునోట్లో తలపెట్టి కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని ధృడ సంకల్పంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని సిట్ అధికారులు విచారణ చేస్తున్న సందర్భంగా కేసీఆర్ కి మద్దతుగా సంస్థాన్ నారాయణపురం మండలం స్థానిక చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నర్రి నరసింహ్మా మాట్లాడుతూ...రాజకీయ కక్షపూరితంగా ఫోన్ ట్యాపింగ్ కేసును వ్యవహరిస్తున్నారని



ఆయన మండిపడ్డారు.తెలంగాణ జాతిపిత కేసీఆర్ పై ఫోన్ ట్యాపింగ్ సిట్ విచారణ తెలంగాణ అస్తిత్వానికి అవమానం తెలంగాణ సమాజం దిన్ని సహించదు అని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,తదితరులు,పాల్గొన్నారు.

# సిట్ విచారణ పేరుతో కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడంపై బగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 1(నిజం చెపుతాం) తెలంగాణా మాజీ సీఎం కెసిఆర్ కు సిట్ ఇచ్చిన అక్రమ నోటీసుకు నిరసనగా బిఆర్ఎస్ ఆత్మకూర్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తకు దారి తీసింది తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ హైదరాబాద్ వెళ్తుండగా వారిని ఆత్మకూర్ మోత్కూర్ ప్రధాన రహదారిపై వారిని అడ్డుకున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.గులాబీ జెండాలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మి బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్ర రెడ్డి ప్రతికంఠం పూర్ణ చందర్ రాజు కోరే బిక్షపతి మాజీ ఎంపీటీసీ యాస కవిత మండల పార్టీ



మహిళా అధ్యక్షులు సోలిపురం అరుణ పొన్నగని జయశ్రీ సర్పంచ్ లు ఎరుకల యాతిశ్వర్ గౌడ్ కొంగరి యాదగిరి కోలా సత్తయ్య సుంకరి పరుశరాములు కట్టేకోలా శ్రీహరి లోడి శ్రీనివాస్ పురుషోత్తం రెడ్డి గజ్జెల్లి శంకర్ గుండెగాని సత్తయ్య దొండ పురుషోత్తం రెడ్డి కోరే బీరప్ప లోడి మధు మజ్జిగ రాంబాబు గట్టు శంకర్ నాతి స్వామి నాతి రాజు రంగ సత్యనారాయణ కొండపల్లి అబ్బాసాయిలు ఎండీ అజీమోద్దీన్ బూడిద వెంకన్న మాధ సత్తయ్య గడ్డం సతీష్ గట్టు విశాల్ నాతి మల్లికార్జున్ గడ్డం గణేష్ రగటి మల్లేష్,పంజాల రాజుఎలిమినేటి మత్స్యగిరి మహ్మద్ యూనుస్ మహ్మద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ని సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు గురిచేస్తున్నారు

### మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి

ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 1(నిజం చెపుతాం) తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని సిట్ విచారణ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పల్లెర్ల గ్రామ పంచాయతీ వద్ద ప్రభుత్వ కక్షపూరిత నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ని రాజకీయ వేధింపులకు గురిచేస్తున్నారు అని అన్నారు.



ఈ కార్యక్రమం లో నాయకులు లోడి రాజేందర్ గౌడ్ సోలిపురం వెంకటరెడ్డి ఏనుగు మధుసూదన్ రెడ్డి పెసరకాయల నరసింహారెడ్డి నవీన్ రెడ్డి బండి మల్లయ్య మహేందర్ రెడ్డి మల్లారెడ్డి మోహన్ రెడ్డి జన్నపాల శేఖర్ వంగపల్లి అర్జున్ నరేష్ దండు మల్లేష్ శ్రీశైలం మహేష్ ఉదయ్ ప్రశాంత్ సంపత్ వస్తువుల హరికిషన్ క్రాంతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సోలాపూర్ కార్పొరేటర్ గా గెలిచిన గుర్రం సత్యనారాయణని ఘనంగా సన్మానించిన పల్లెర్ల నాయకులు



ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 1(నిజం చెపుతాం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో చేనేత సహకార సంఘ భవనంలో మహారాష్ట్ర సోలాపూర్ మున్సిపాలిటీ కార్పోరేషన్ ఎన్నికల్లో గ్రామ పద్మశాలి ముద్దుబిడ్డ గుర్రం సత్యనారాయణ 13 వ వార్డు కార్పోరేటర్ గా విజయం సాధించారు.వారు పల్లెర్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పద్మశాలి కుల బంధువులు బిజెపి గ్రామశాఖ నాయకులు సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ దంపతులు మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి గ్రామ ప్రముఖులు తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ గుర్రం సత్యనారాయణ మాట్లాడుతూ సోలాపూర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కార్పోరేటర్ గా నా విజయం కేవలం పదవి లేదా వ్యక్తిత్వ విజయం కాదు అని ఇది నా బాల్య జ్ఞాపకాలకు నా తల్లిదండ్రుల ఆశీస్సులు నా కుటుంబ సభ్యుల సహకారం వార్డు ప్రజలు నాపై వుంచిన అపారమైన నమ్మకానికి దక్కిన గౌరవం అని అన్నారు. మేము సోలాపూర్ లో స్థిరపడిన మా పూర్వీకుల మూలాలు ఇక్కడే అని మా గుర్రం వారి కుటుంబ సభ్యులు ఇక్కడే వున్నారు వారిని మరియు కుల బంధువులను కలవడానికి వచ్చానని అన్నారు.పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు.పద్మశాలీల కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు కార్పోరేటర్ గా గెలిచిన నాకు బాధ్యత మరింత పెరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం బిజెపి గ్రామశాఖ అభ్యర్థన మేరకు బిజెపి జెండాను ఆవిష్కరించారు.గ్రామంలోని బుర్జు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని సందర్శించారు గుర్రం వారి కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకంగా కలుసుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఏలూరి సుదర్శన్ పొడుగు భార్గవి సత్యనారాయణ లోడి మణికాంత్ గౌడ్ ఆంబోజు కృష్ణ చేనేత నాయకులు ఏలే విశ్వనాథం పొడుగు వెంకటేష్ గుర్రం నారాయణ గుర్రం వాసుదేవ్ సాయిని వెంకటేష్ సాయిని అశోక్ ఏలూరి వెంకటేష్ గుర్రం భిక్షపతి గుర్రం సంతోష్ గుర్రం మల్లేష్ పొడుగు సత్యనారాయణ గుర్రం సుజాత గుర్రం సునీత బిజెపి నాయకులు ఎదుళ్ల మల్లారెడ్డి గోరిపెల్లి మల్లారెడ్డి వెంకన్న గౌడ్ రమేష్ గౌడ్ కార్పోరేటర్ సోదరులు గుర్రం లక్ష్మీ నారాయణ చందు షోలాపూర్ పద్మశాలి కులబందువులు చేనేత నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు..

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం ఫిబ్రవరి 1, (నిజం న్యూస్) కలెక్టరేట్ లో..సోమవారం నాడు (02.02.2026) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు,పురపాలక ఎన్నికల అనంతరం ప్రజావాణి నిర్వహణపై మరోసారి పత్రిక ప్రకటన విడుదల చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖని: రహదారిపై బైఠాయించి,నిరసన తెలిపిన బీఆర్ఎస్ పార్టీ





**- కెసిఆర్ పై సిట్ విచారణ నేపథ్యంలో..**

రామగుండం ఫిబ్రవరి 1,(నిజం న్యూస్)రాష్ట్రంలో..రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరాచక అణచివేత పాలన నడుపుతోందని,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పైనే,అనవసరపు ఫోన్ టాపింగ్ ల పేరుతో సిట్ దర్యాప్తు చేయడం దుర్మార్గమైన చర్య అని,మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.గోదావరిఖని పట్టణ చౌరస్తాలో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు.నల్లజెండాలు,బ్యాడ్జీలు ధరించి చౌరస్తాలో రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు.గోదావరిఖనిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో.. నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ, కేసీఆర్ పై అక్రమంగా..సిట్ విచారణ చేపట్టడం హేయమైన చర్య అన్నారు. సుప్రీంకోర్టు,హైకోర్టులు ఫోన్ ట్యాపింగ్ విషయంలో.. ఆధారాలు లేవని చెప్పినా..కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులకు సిట్ నోటీసులు ఇవ్వడం వేధింపు లేనని విమర్శించారు.దీనికి నిరసనగా.. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆందోళనలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్

**- 12వ వార్డు సభ్యులు జూకంటి మధు**

**- రాయికుంటపల్లి మట్టి రోడ్డుకు మొరం పనులు ప్రారంభం**



మోటకొండూరు: ఫిబ్రవరి 01(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు గ్రామపంచాయతీ పరిధిలోని మధిర రాయికుంటపల్లి గ్రామం 12వ వార్డులో ప్రజల ఎన్నాళ్లనుంచి ఉన్న రోడ్డు సమస్యకు పరిష్కారం దొరికింది.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామ ప్రజలు రోడ్డు సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని తెలియజేయగా,ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ ముందడుగు వేసి మట్టి రోడ్డుకు మొరం పోయించే పనులను ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గారి స్వంత నిధులు,సహకారంతో ఆదివారం రోజున రాయికుంటపల్లి 12వ వార్డులో రోడ్డు అభివృద్ధి కార్యక్రమానికి కొబ్బరికాయలు కొట్టి శు భారంభం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్,ఉపసర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్,వార్డు సభ్యులు బుగ్గ సిద్ధులు,బుగ్గ నాగరాజు,గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్,నాకీర్త ఉప్పలయ్య,బాల్ద మధు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 12వ వార్డు సభ్యులు జూకంటి మధు మాట్లాడుతూ... “మేము అడిగిన వెంటనే రాయికుంటపల్లి గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సహాయ సహకారాలు అందించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారికి రాయికుంటపల్లి గ్రామ ప్రజల తరపున,మోటకొండూరు గ్రామ ప్రజల తరపున మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం” అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంతమోహన్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య,మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు భువనగిరి మధు,ఎదుల్ల రంగారెడ్డి,తాడబోయిన దశరథ,తాడబోయిన వెంకటేశ్,పాలపు రాజు,శ్రీనివాస్,గాజుల బాలరాజు,గవ్వల సిద్ధులు,ఎదుల్ల మధు,ఎదుల్ల నరేష్, ఎదుల్ల నరేందర్ రెడ్డి, రేగు శ్రీశైలం,యాదిరెడ్డి,కారోబార్ శ్రీశైలం,పిచ్చిరెడ్డి తదితర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ పై సీట్ విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపు

**- కెసిఆర్ పై సీట్ విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా బగ్గుమన్న గోవిందరావుపేట మండలం**



గోవిందరావుపేట ప్రతినిధి ఫిబ్రవరి 1 (నిజం చెపూతాం )ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు జిల్లా ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశానుసారం గోవిందరావుపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు గోవిందరావుపేట మండల కేంద్రంలో భారీ శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా లాకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ సీట్ విచారణ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చడానికి కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు పాలన చేతగాని ఈ రేవంత్ రెడ్డి తెలంగాణను సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు కెసిఅర్ ని ఫోన్ టాపింగ్ అనే ఒక కేసును అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని పాతర వేస్తూ తన అసమర్ధత పాలనను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి ఆడుతున్న డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే,కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చడానికి కక్ష సాధింపు చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు తిరగబడి కాంగ్రెస్ సర్కారుని బొంద పెట్టడం ఖాయమని కెసిఆర్ పై కేటీఆర్ పై హరీష్ రావు పై రాజకీయ వేధింపులను బిఆర్ఎస్ తిప్పి కొడుతుందని అన్నారు రానున్న ఎలక్షన్లో కాంగ్రెస్ ని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మరోసారి ఘాటుగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అక్కినపల్లి రమేష్, గోవిందరావుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు డాక్టర్ హేమాద్రి, లాకావత్ చందులాల్, పృధ్విరాజ్, పోరికా కిరణ్ కుమార్, హనుమంతరావు, కాంపాటి కృష్ణరావు, సూర్నేని రవీందర్ రావు, దుంపలగూడెం గ్రామ సర్పంచ్ బానోతు సీతారాం నాయక్, మరియు నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ వార్డు మెంబర్లు మరియు బిఆర్ఎస్ అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు..



రామగుండం ఫిబ్రవరి 1, (నిజం న్యూస్రామగుండం క్యాంపు కార్యాలయంలో.. శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో..46 వ డివిజన్ ఇంద్రానగర్‌కు చెందిన కన్నూరి సతీష్,కన్నూరి సురేష్‌లతో పాటు, పలువురు ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా..ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు,సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతో పార్టీలో చేరిన నాయకుల సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కక్షే

**- వేలేరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండాలతో ధర్నా**



వేలేరు జనవరి 1(నిజం న్యూస్ )హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండాలతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలేరు మండల బీఆర్ఎస్ ఇంచార్జీ ఇట్టబోయిన భూపతి రాజ్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా భూపతి రాజ్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే భయంతోనే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమంగా సిట్ నోటీసులు జారీ చేస్తున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో చేపట్టిన చర్యగా అభివర్ణించారు.ప్రజల సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులను భయపెట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన అభివృద్ధిని ప్రజలు మరచిపోరని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో వేలేరు గ్రామ కన్వీనర్ సూత్రము సంపత్, నాయకులు గోవింద, సురేష్, మాధవ రెడ్డి, చాడ విజేందర్ రెడ్డి, బుట్టి సురేష్ యాదవ్, ఎండీ జానీ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జోడుముంతల కిరణ్, బత్తుల శ్రీనివాస్, వెన్నం సంపత్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరికలు..




రామగుండం ఫిబ్రవరి 1, (నిజం న్యూస్)గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో..ప్రధానంగా జి. కిషన్,జనగామ సదన్ కుమార్,కర్క శ్రీనివాస్ సుజాత (పద్మజ) ఆదివారం రోజున, బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్,రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో...వారికి పార్టీ కండువా కప్పి,సాదరంగా బిఆర్ఎస్ లోకి అహ్వానించారు.

## లింగంపేట్ గ్రామంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బి ఆర్ఎస్ నాయకులు



జడ్చర్ల ఫిబ్రవరి1, (నిజం చెపుతాం) బి ఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఈరోజు లింగంపేట్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది గ్రామ సర్పంచి రామనోళ్ళ బాలస్వామి మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని, ఎన్ని విచారణలైనా ఎదుర్కోవడానికి కెసిఆర్ సిద్ధంగా ఉన్నారని, విచారణలో సిట్ అధికారులకే కెసిఆర్ చుక్కలు చూపెడతారని లింగంపేట్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అనంతరం లింగంపేట్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నిరంజన్, వార్డ్ మెంబర్ రవి, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ స్వామి గౌడ్ , బి ఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు ఎండి తయ్యబ్ , వెంకటయ్య, కృష్ణయ్య, యాదగిరి, మావిళ్ళ మహేష్ , నరేందర్ రెడ్డి , వంశీ గౌడ్, రాజు, బాల్రాజ్ ,నరేష్, రాకేష్, ప్రవీణ్ , జగన్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## సీఎం కప్ 2వ ఎడిషన్ వేలేరు మండల స్థాయి వాలి బాల్ మొదటి బహుమతి పొందిన వేలేరు గ్రామ క్రీడాకారులను అభినందించిన వేలేరు ఎస్ఐ సురేష్




వేలేరు జనవరి 1(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ సురేష్ మరియు క్రీడాకారులకు తన సొంత ఖర్చుతో టీ షార్ట్ ఇస్తానని అదే విధంగా ముందు జరగబోయే నియోజకవర్గ స్థాయి లో మంచి గా ఆడాలని వేలేరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ,వేలేరు యువజన మండల నాయకులు ఇట్టబోయిన సంపత్, మోతె రాజు, బంక శ్రీకాంత్,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

# తేలు కాటుతో యువకుడు మృతి



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 01 నిజం చెబుతాం గూడూరు మండలం చింతల గట్టు వట్టి వాగు సమ్మక్క సారలమ్మ జాతర వద్ద చోటు చేసుకుంది ప్రమాదవశాత్తు తేలుకాటుతో యువకుడు మృతి చెందిన ఘటన చింతల గట్టు వట్టి వాగు సమ్మక్క సారలమ్మ జాతర వద్ద చోటుచేసుకుంది గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రెడ్యాల గ్రామానికి చెందిన కిన్నెర క్రిష్ కుమార్ 19 అనే యువకుడు గురువారం సమ్మక్క సారలమ్మ వట్టి వాగు జాతర దర్శనం కోసం వచ్చాడు దర్శనమైన తర్వాత అడవిలో వంట చేసుకునేందుకు ప్రదేశాన్ని శుభ్రం చేస్తున్న సమయంలో తేలు కాటు వేసింది దీంతో ఆయన అస్వస్థతకు గురయ్యాడు వెంటనే అప్రమత్తమై కుటుంబ సభ్యులు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఇంటికి వెళ్లారు తరువాత శనివారం సాయంత్రం క్రిష్ కుమార్ కు వాంతులు అవుతుండడంతో కుటుంబ సభ్యులు మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ శనివారం రాత్రి క్రిష్ కుమార్ మృతి చెందాడు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు

# తబితా ఆశ్రమంలో ఘనంగా సామూహిక పుట్టిన రోజు వేడుకలు

**పిల్లల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్.**




రామగుండం ఫిబ్రవరి 1, (నిజం న్యూస్)రామగుండం తభితా ఆశ్రమంలో ఉన్న నిస్సాహాయులైన పిల్లలకు సామూహిక పుట్టిన రోజు సందర్భంగా,ఆదివారం ఆశ్రమం లో పిల్లల సమక్షంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి,భారీ బర్త్ డే కేక్ ను కట్ చేసి,శుభాకాంక్షలు తెలిపారు.ఆశ్రమంలో ఉన్న పిల్లలందరు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవలు అందించాలని సూచించారు.సుమారు పదిహేను సంవత్సరాలనుండి, సామూహిక పుట్టిన రోజులు ఫిబ్రవరి ఒకటవ తేదీన నిర్వహిస్తున్నాం అని పేర్కోన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో..సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్,అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్,ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్,ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు గడప శ్రీకాంత్,నవీన్, రాజయ్య,ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్,విమల,దినేష్ కుటుంబ సభ్యులు రామస్వామి,పద్మ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలి

**- టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**




మహబూబాబాద్, ఫిబ్రవరి,1, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇతర రాజకీయ పార్టీలను లేదా వ్యక్తులను కించపరిచే వ్యాఖ్యలు చేయకూడదని ఆయన హెచ్చరించారు. డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలను సహించబోమని, ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు చేసిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.అదేవిధంగా అక్రమ బెల్ట్ షాపులు నిర్వహించినా, మాదకద్రవ్యాలను వినియోగించినా లేదా విక్రయించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

# తొర్రూర్ మున్సిపాలిటీలో 04వ వార్డులో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం..



మహబూబాబాద్ తొర్రూరు ఫిబ్రవరి 01(నిజం చెప్పుతాం)తొర్రూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతున్న నేపథ్యంలో 04వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వార్డులో జరుగుతున్న ప్రచారాన్ని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జలకం శ్రీనివాస్ గెలుపు ఖాయమని స్థానిక ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.04వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జలకం శ్రీనివాస్ తరఫున పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా జలకం శ్రీనివాస్ మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి 04వ వార్డులో ఇంటింటి ప్రచారం ప్రారంభించి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే వాటికి ప్రాధాన్యతనిస్తూ పరిష్కారాలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..జలకం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టసమయాల్లో కూడా పార్టీతోనే నిలిచిన వ్యక్తి అని తెలిపారు. అందుకే ఈసారి ప్రజల ముందుకు మళ్లీ వచ్చే అవకాశం వచ్చిందని, గతంలో జరిగిన లోపాలను మరిచి ఆయనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. జలకం శ్రీనివాస్ ను గెలిపిస్తే 04వ వార్డును అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు మీ ఇండ్ల పై నుండి వెళ్తున్న కరెంటు తీగలను శాశ్వత పరిష్కారం చూపిస్తానని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంటింటి ప్రచారంతో 04 వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడగా, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది అన్నారు.

# కదిలింది గులాబీ దండు

**- కేసీఆర్‌కు సిట్ నోటీసులపై నిరసన జ్వాలలు**

**- కోరుట్ల బస్ స్టాండ్ నుంచి తిప్పపురం వరకు భారీ బైక్ ర్యాలీకాంగ్రెస్ సర్కార్ కుట్రలను తిప్పికొడతాం: చల్మెడ లక్ష్మి నరసింహారావు పిలుపు**

నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ ఫిబ్రవరి 1 ఆదివారం వేములవాడ నియోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కక్షసాధింపు చర్యలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ సమరశంఖం పూరించింది.తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారణ పేరుతో సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ, వేములవాడ నియోజకవర్గ ఎతీం పార్టీ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహారావు సమక్షంలో నేడు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.తెలంగాణ అస్థిత్వానికి ప్రతీక అయిన కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఈ దాడులను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇందులో భాగంగా కోరుట్ల బస్ స్టాండ్ నుండి తిప్పపురం తెలంగాణ చౌక్ వరకు వందలాది మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తప్పుడు కేసులతో, విచారణల పేరుతో కేసీఆర్ ను ఇబ్బంది పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యలను పక్కన పెట్టి, కేవలం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధించడమే ధ్యేయంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ర్యాలీ ద్వారా గట్టి హెచ్చరిక చేశారు"కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. తెలంగాణ కోట్లాది మంది గుండె చప్పుడు" అనే నినాదాలతో వేములవాడ వీధులు హోరెత్తనున్నాయి. ఈ ప్రజాస్వామ్య పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని చల్మెడ లక్ష్మి నరసింహారావు పిలుపునిచ్చారు... కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అత్యవసర వేళ అండగా నిలిచిన 108 సేవలు -- మేడారం జాతరలో సిబ్బందికి సత్కారం

**- 108 పైలట్‌లు, ఈఎంఎటీలు, ఫస్ట్ రెస్పాండర్‌లకు చిరు కానుకలతో అభినందించిన ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 1(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే మేడారం సమ్మక్క--సారక్క జాతరలో భక్తుల ప్రాణ రక్షణే లక్ష్యంగా పనిచేసిన 108 అత్యవసర వైద్య సేవల సిబ్బంది సేవలు అభినందనీయమని ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్ అన్నారు. జాతర నిర్వహణ కాలం మొత్తం అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందిస్తూ సేవలందించిన 108 అంబులెన్స్ పైలట్‌లు, ఈఎంఎటీ సిబ్బంది తో పాటు ఫస్ట్ రెస్పాండర్‌లకు ఆయన చిరు కానుకలు అందజేసి సత్కరించారు.

లక్షలాది మంది భక్తులు తరలివచ్చే మేడారం జాతరలో రద్దీ, దూర ప్రాంతాలు, కఠిన పరిస్థితుల మధ్యనూ ఎలాంటి ఆలస్యం లేకుండా సంఘటనా స్థలానికి ముందుగా చేరుకుని ప్రథమ చికిత్స అందించడంలో ఫస్ట్ రెస్పాండర్‌లు కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. అనంతరం అవసరాన్ని బట్టి బైక్ అంబులెన్స్ లేదా పెద్ద అంబులెన్స్ ద్వారా బాధితులను సమీప ఆసుపత్రులకు తరలించడంలో సమన్వయంతో పని చేశారని వివరించారు.

ప్రత్యేకంగా రద్దీ ఎక్కువగా ఉన్న జాతర ప్రాంగణంలో ముందుగా చేరే 108 బైక్ అంబులెన్స్ సేవలు, వెంటనే సహాయం అందించే ఫస్ట్ రెస్పాండర్ వ్యవస్థ భక్తులకు ప్రాణ భద్రత కల్పించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని అన్నారు. తీవ్రమైన ఎండ, రాత్రి వేళలు, నిరంతర విధుల మధ్యనూ పైలట్‌లు, ఈఎంఎటీలు, ఫస్ట్ రెస్పాండర్‌లు అంకితభావంతో సేవలందించారని ప్రశంసించారు.

భక్తుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 108 అత్యవసర వైద్య సేవలు మేడారం జాతరలో విశేష ఫలితాలు అందించాయని, ఈ విజయానికి ప్రతి ఒక్క సిబ్బంది కృషి మూలమని పాటి శివ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేలా సమిష్టిగా పనిచేయాలని సిబ్బందిని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో 108 అత్యవసర సేవల అధికారులు మహేష్, రాజ్ కుమార్, రాజు నాయక్, శ్రీనివాస్, భరత్ ల తొ పాటు పైలట్‌లు, ఈఎంటీలు, ఫస్ట్ రెస్పాండర్‌లు పాల్గొని, తమ సేవలను గుర్తించి ప్రోత్సహించినందుకు ప్రోగ్రాం మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫెర్టిలైజర్ యాప్‌లి సేవలు రైతులు వినియోగించుకోవాలి

**- ప్రతి షాప్ వద్ద హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు సేవలు అందిస్తారు**

**- రేపటి నుంచి సేవలు అందుబాటులోకి**

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం**

నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ ఫిబ్రవరి - 01 ఆదివారంరైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సేవలు రేపటి నుంచి (సోమవారం ఫిబ్రవరి 2వ తేదీ) అందుబాటులోకి వస్తాయని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం

**- జిల్లాలో 52 మంది బాలబాలికల సంరక్షణ.**

**నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ ఫిబ్రవరి 1 ఆదివారం**



సిడబ్ల్యూసి ముందు హాజరుపర్చి బాలబాలికల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగింది18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 4 కేసులు నమోదు.జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూబాలకార్మిక వ్యవస్థనునిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఈసంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్ , వివిధ శాఖల అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 52 మంది బాలబాలికలను గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని,18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 4 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారుఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కళాశాలలోయూజీ ఫెస్ట్ 2026



జడ్చర్ల ఫిబ్రవరి 1, (నిజం చెపుతాం)బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో " యూజీ ఫెస్ట్ 2026 " పేరిట రెండురోజుల పాటు నిర్వహించిన విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనశీగా ముగిసాయి. పోస్టర్ మేకింగ్, మీ మీ క్రియేషన్, ఫోటోగ్రఫీ, స్కిట్, పాటలు,నృత్య పోటీలతోపాటు టగ్ ఆఫ్ వార్ వంటి ఎంటర్టైన్మెంట్ పోటీల ను రెండవ రోజు నిర్వహించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుకన్య తన సందేశంలో పేర్కొన్నారు.ఈ పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని 20కి పైగా కళాశాలల నుండి 700 పైగా విద్యార్థులు పాల్గొన్నారు.ఈపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులు, సర్టిఫికెట్స్ ను అందించినట్లు కన్వీనర్ సతీష్ రెడ్డి, కో కన్వీనర్ పుష్పలత తెలియజేశారు.విదార్థులలోని ప్రతిభను వెలికితీయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కన్వీనర్,కో కన్వీనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు భారీ ఎత్తున వివిధ కళాశాలల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పనిచేసే వారికి పట్టం.. మారకుంటే నమస్కారం..

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. ఇదే సమావేశంలో, నాడు నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి ఉన్నత పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. "

# కళ్యాణం.. కమనీయం.. రమణీయం..





**- నేరడ గ్రామంలో ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి -- లక్ష్మీ దేవి కళ్యాణ మహోత్సవం**

మహబూబాబాద్, జనవరి, 01,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి -- లక్ష్మీ దేవి వారి దివ్య కళ్యాణ మహోత్సవం మాఘ మాసం పౌర్ణమి ఆదివారం కన్నుల పండువగా, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా జరిగింది.ప్రతి సంవత్సరం మాఘమాసం పౌర్ణమి రోజున కళ్యాణం నిర్వహించడం నేరడ గ్రామంలో ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా గ్రామ పెద్దలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఉదయం స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించగా, మధ్యాహ్నం 12:21 నిమిషాలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి -- లక్ష్మీ దేవి వారి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది కళ్యాణానికి గ్రామంలోని కల్యాణంలో కూర్చునే వారి ఇంటి నుంచి మంగళ వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య పూజా సామాగ్రి తీసుకువచ్చారు. అలాగే ప్రతీ సంవత్సరం లాగే మాఘమాసంలో పూలమాలలు, కన్యాదాన సామాగ్రిని బాల్నే మృత్యుంజయ -- దేవకమ్మ గారల ఇంటి నుంచి గ్రామ పెద్దల సమక్షంలో తీసుకువచ్చే సంప్రదాయం కొనసాగించారు ఈ అభిషేక, కళ్యాణ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు సుధాకర్ శాస్త్రి -- కళావతి కుటుంబ సమేతంగా నిర్వహించారు. కళ్యాణంలో నూతన సర్పంచులు ఇరుగు గౌతమీ -- వెంకన్న, బాల్య తండా సర్పంచ్ బానోత్ సునీత -- రాందాస్, అలాగే భక్తులు భూక్యా రామ చంద్రు -- శాంతమ్మ, దారావత్ శేఖర్ -- మంజుల, భూక్యా భక్షి -- హారిక తదితరులు పాల్గొని విగ్రహాలతో ఘనంగా కళ్యాణం నిర్వహించారు ప్రతి సంవత్సరం లాగానే ఆలయ పరిసరాల్లో దుకాణాలు ఏర్పాటు చేయగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కురవి ఆలయ చైర్మెన్ కోర్ను రవీందర్ రెడ్డి దంపతులు, రాజేందర్ రెడ్డి, నేరడ గ్రామ ఉపసర్పంచ్ దుస్స వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు పాల రాములు, కొలిపాక అబ్బయ్య, ఆంజనేయులు -- ఉమ, కృష్ణ, గౌరీ, శెట్టి అనిల్ దంపతులు, గ్రామ పెద్దలు దూబాకుల అశోక్, బాల్నే సుమన్, కూన సునీత, కుదురుపాక వెంకన్న -- కనకమ్మ, నూకల దీలిప్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ట్రస్టు షష్టి వార్షికోత్సవం





**- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి01,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుడిగుట్ట లోగల శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శంకరనంద స్వామి ఆధ్వర్యంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి సమేత కాశి విశ్వనాథ కళ్యాణ మహోత్సవము,శివస్వాములచే ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపురశీ గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.ఈ యొక్క కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి గురు స్వాములు,శివ స్వాములు,భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం గ్రామంలొ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో పౌర్ణమి సందర్బంగా నిర్వహించిన శాంతి యజ్ఞం



చౌటుప్పల్ రిపోర్టర్ వర్కాల రఘురామ్ పిబ్రవరి1 ( నిజం చెపుతాం)చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలొ లోక కళ్యాణార్థం పౌర్ణమి సందర్భంగా శాంతి యజ్ఞం కార్యక్రమం సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొలను మధుసూదన్ ధర్మపత్ని మాధవి దంపతులచే మరియు కమిటీ ఆధ్వర్యంలో పూజ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పద్మ బ్రాహ్మణులు మంత్రోచ్చరణతో నిర్వహించబడింది. ప్రతి నెల పౌర్ణమి నాడు శాంతి హోమము పూజ కమిటీసభ్యులు మరియు భక్తులుచే నిర్వహించబడుతుంది.ఇట్టి పూజ కార్యక్రమంలొ పాల్గొన్న కమిటీ ప్రధాన కార్యదర్శి ఏలే శ్రీనివాస్ ధర్మపత్ని చంద్రకళ ఉపాధ్యక్షులు సూరకంటి మోహనరెడ్డి సహాయ కార్యదర్శి వర్కాల రఘురామ్ కోశాధికారి పొట్టబత్తిని హరేకృష్ణ సభ్యులు జెల్ల లలిత శివ్వయ్య కొలను సుదర్శన్ రచ్చ ఉపేందర్ బైరు కిషోర్ మాచర్ల సుదర్శన్ బడుగు నర్సింహా దుధ్యాల గణేష్ చిక్క వినోద్ బీజేపీ మండల అధ్యక్షులు కరిమికొండ అశోక్ శాంతి యూత్ మాజీ గౌరవ అధ్యక్షులు రవ్వ సంతోష్ కుమార్ కొలను పద్మశాలి సంఘం అధ్యక్షులు పొట్టబత్తిని బాలరత్నం పద్మజ్యోతి సంఘం అధ్యక్షులు జెల్ల పాండు రాకేష్ పొట్టబత్తిని హరేరామ్ మరియు పోరోహితులు వర్కాల సత్యనారాయణ మాచర్ల రామచంద్ర కొలను నరేందర్ వర్కాల ధనుంజయ గడ్డం విశ్వనాధ్ బాబు పొట్టబత్తిని ప్రభాకర్ నారని భాస్కర్ పొట్టబత్తిని పురుషోత్తం కుడికాల నాగరాజు ఆల్మాసిపేట గౌతమ్ పిల్లలమర్రి సాయి బడుగు లలిత ఎర్రగుంట శంకర్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేసినందుకు దేవాలయం అధ్యక్షులు భక్తులకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు

# కొయ్యలగూడెం గ్రామంలొ శ్రీ శ్రీ శ్రీ స్వయంబు వర సిద్ది బుద్ది సమేత వినాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం

చౌటుప్పల్ రిపోర్టర్ వర్కాల రఘురామ్ పిబ్రవరి1 ( నిజం చెపుతాం)యాదాద్రి జిల్లాచౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలొ శ్రీ శ్రీ శ్రీ స్వయంబు వర సిద్ధి వినాయక దేవాలయంలొ స్వస్తిశ్రీ చంద్రమానేన విశ్వావసు నామ సం. ర ఉత్తరాయణం మాఘమాసం, బహుళ కృష్ణ పక్షం సంకష్ట చవితి సందర్భంగా దేవాలయంలొ విశిష్ట పూజ కార్యక్రమం నిర్వహించబడును. తేది 04-02-2026 బుధవారం ఉదయం గం. 5-30 ని.లకుస్వామి వారి పంచామృత అభిషేకాలు, అఖండ దీపారాధన స్వస్తి పుణ్యాహవచానం, అగ్ని ప్రతిష్ట యజ్ఞం ప్రారంభం మరియు సాయంత్రం గం. 5-00ల్ లకు స్వామి వారి చతుర్థి వ్రతం తేది:05-02-2026 గురువారం ఉదయం స్వామి వారి అభిషేకాలు ఉదయం 11.00 గంటలకు అంకురార్పణ ఎదురు కోళ్లు మరియు శ్రీ సిద్ద బుద్ది సమేత వినాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణలచే అత్యంత వైభవంగా నిర్వహించబడును. తదానంతరం అన్న ప్రసాద వితరణ నిర్విరామంగా కొనసాగించబడును.



# గరుడ వాహనంపై స్వామి అమ్మవార్ల ఊరేగింపు సేవ





యాదగిరిగుట్ట,ఫిబ్రవరి1(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అనుబంధ అలయమైన పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. జనవరి 28 వతేదీన స్వస్తివాచనంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఈనెల 3వ అష్టోత్తర శత ఘటాభిషేకం తో ముగియనున్నాయి. ఆదివారం ఐదవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి అర్చకులు హావనం వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారిని గరుడ వాహన సేవపై స్వామిఅమ్మవార్లను కనులవిందుగా అలంకరించి వేదమంత్రాలు మంగళ వాయిద్యల నడుమ స్వామివారి సేవను ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్-సీపీఐ పొత్తు





**- ప్రజా పాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ**

**-భువనగిరి,పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు మాదే : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 01(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీపీఐతో కలిసి పొత్తుతో బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒప్పందంలో భాగంగానే ఈ పొత్తు కొనసాగుతుందని తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంలో కమ్యూనిస్టులు ముందుంటారని, అలాంటి పార్టీతో కలిసి ప్రజల తరపున బలమైన పోరాటం చేస్తామని అన్నారు. భువనగిరి, భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలలో తప్పకుండా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రజారంజక పాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని, ప్రజా పాలన-ప్రజా ప్రభుత్వం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాల్లో బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించామని అన్నారు. ఇంకా చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందని పేర్కొన్నారు.(హెచ్.ఎం.డి.ఏ)పరిధిలోకి వచ్చాక భువనగిరి పట్టణానికి రూ.56 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ చేసి చూపిస్తోందని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఫోన్ ట్యాపింగ్ వంటి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజలు ఇవన్నీ గమనించి రానున్న ఎన్నికల్లో సరైన తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ సేన ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం) వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గోపరాజుపల్లి గ్రామానికి చెందిన జై భీమ్ సేన యూత్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ 2026 ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ యాదగిరి ,జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, వలిగొండ మండల మాల మహానాడు అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, సహాయ కార్యదర్శి కట్ట సురేష్ కుమార్, గోపరాజు పల్లి జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య, ప్రధాన కార్యదర్శి విజయకుమార్, కల్చరల్ సెక్రెటరీ నీలం నరేష్, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు కూచిమల్ల కుమార్, యువ నాయకులు కూచిమల్ల నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అంబటి రాంబాబు అసభ్య పదజాలాలను తీవ్రంగా ఖండించిన-- సుంకర పావని తిరుమల కుమార్

కాకినాడ ఫిబ్రవరి 1 (నిజం ప్రతినిధి):ప్రజాక్షేత్రంలో ఉన్న వ్యక్తులు ఇటువంటి భాష మాట్లాడటం చూసి రాష్ట్ర ప్రజలు చిదరించుకుంటున్నారన్నారు.




రాజకీయ కురువృద్ధుడు, జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకుడు, నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు పై అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు.

ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాలి తప్ప నోటికొచ్చిన బూతులు మాట్లాడితే రాష్ట్ర ప్రజలు చెప్పుల తో కొడతారని హెచ్చరించారు.

దేవదేవుడు, కలియుగ దైవం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తిరుమల తిరుపతి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిన ఘటనలో సిట్ ఇచ్చిన రిపోర్టును ప్రజల మదిలో నుండి పక్కదారి పట్టించడానికి జగన్ రెడ్డి, రోజా ,అంబటి లాంటి వైసీపీ నాయకులు ఆడుతున్న డ్రామాలు అన్నారు.

ఇప్పటికే ప్రజలతో ఛీ కొట్టించుకొని వైసీపీ పార్టీ 151 నుండి 11 సీట్లకు పడిపోయిందని, అది జీర్ణించుకోలేని జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు అచ్చోసిన ఆంబోతులు మాదిరిగా రోడ్లపైకి వచ్చి బూతు పురాణం మొదలుపెట్టారన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు న్యాయస్థానాలు కూడా సుమోటోగా తీసుకుని అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై, ఇక ముందు వైసీపీ నాయకుల ఎవరైనా ఇటువంటి మాటలు మాట్లాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పావని కోరారు.

ఇకనైనా కూటమి ప్రభుత్వం,విచ్చలవిడిగా నోటికి హద్దు లేకుండా మాట్లాడే వైసీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకొని తగిన గుణపాఠం చెప్పేలాగ వ్యవహరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుపై గ్రామ గ్రామాన నిరసనలు

అనంతగిరి ఫిబ్రవరి 1 నిజం చేపుతాం( ప్రతినిధి): అనంతగిరి మండలం కాశీ పట్టణం పంచాయతీ కి చెందిన మండపర్తి తట్టవలస పందిరి మామిడి వలస గ్రామాలలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాశీపట్నం జోన్ సిపిఎం పార్టీ నాయకులు గరెడ్డిపల్లి దేముడు కాకర సింగులు ఆ గ్రామాలలో పర్యటించి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించాలని జి రామ్ జి ఈ కొత్త పథకాన్ని రద్దు చేయాలని కాశీపట్నం పంచాయతీకి చెందిన వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటన చేసి గ్రామసభలలో ప్రజలకు తెలియపరచడం జరిగింది కేంద్ర ప్రభుత్వం 125 రోజులు పచ్చి బూటకం అని వారు తెలిపారు. ఉపాధి వేతన దారులతో ఉపాధి హామీ ప్రతిజ్ఞను గ్రామస్తులతో చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింత రాంబాబు కుర్ర తరుణ్ మాదల చిన్నయ్య బడ్డాన సన్యాసి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మత్స్యా కారులకు ఇచ్చినహామీ గడువు ముగిసింది పరిష్కారం ఎక్కడ?

**- 100రోజులుగడువు తప్పించుకోడానికా? మోసం చేయడానికా ?**
**- సిపిఐనాయకులుసాకా రామకృష్ణ డిప్యూటీ సీఎంకి సూటి ప్రశ్న**



పితాపురం నిజం రిపోర్టర్,, ఫార్మా కంపెనీ వ్యర్థాలు పైప్ లైన్లు సముద్రం లోకి వదిలి మత్స్య కారులు జీవనాధారం ఉపాధిని దెబ్బ కొడుతున్నారని ఫార్మా కంపెనీ నిర్మాణం చేపట్టిన దగ్గర నుండి బాదితులు గగ్గోలు పెట్టారు. ఉద్యమాలు చెబట్టారు అనేక సార్లు జిల్లా కలెక్టర్ సిట్టింగ్ లు వేసి ఒప్పించే ప్రయత్నం లు విఫలం మైయ్యాయి. ఉద్రిక్తత మైన ఉద్యమం ద్వారా పవన్ కళ్యాణ్ స్పందించి. గత మూడు నెలక్రితం ఉప్పాడ లో బహిరంగ మీటింగ్ పెట్టి 100 రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని. గడువు అడిగి జనవరి 18 తేదికి పూర్తి అయినా. సమస్యలు పరిష్కారం చేయక పోవడంపై ఆదివారం సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ మీడియా ద్వారా స్పందించారు. ఆరోజు వందలాది మంది సమక్షంలో వంద రోజుల్లో కంపెనీ వారితో మాట్లాడి పరిష్కారం చూపుతాము నన్ను నమ్మండి. ఎమరెవోరో వస్తారు ఏదో చెబుతారు వారి మాటలు నమ్మకండి. అని ఎమ్మెల్యే హోదాలో చెప్పిన మాటలు ఏమైపోయావో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరోజు హామీ తప్పించుకోడానికా కప్పి బుచ్చుకోడానికా మోసం చేయడానికా సెలవివ్వాలని ధ్వజమెత్తారు. మత్స్య కారులు జీవనాధారమైన సముద్ర సంపద పాడు చేయడం మంచి పద్ధతి కాదని. మత్స్యకారులను మీరు మోసం చేసినా సిపిఐ వారి తరుపున పోరాడుతుందని మత్స్య కారులకు అండగా ఉంటామని ఆయన అన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి - సిఐ పెద్దిరాజు




కాకినాడ, ఫిబ్రవరి 1 (నిజం ప్రతినిధి):కంటికి కనిపించకుండా జరిగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ పెద్దిరాజు పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ మాట్లాడుతూ అవగాహన లేమి, భయం, తడబాటు, బలహీన వ్యక్తిత్వం, అత్యాశ వీటి కారణంగా సైబర్ నేరాలు అధికమయ్యాయన్నారు. ఒకప్పుడు నగరాలకే పరిమితమైన సైబర్ నేరగాళ్ల మోసాలు ఇప్పుడు పట్టణాలు, గ్రామాలకు సైతం విస్తరించాయని అన్నారు. జీవిత చరమాంకంలో ఆసరా కోసం దాచుకున్న సొమ్మును సీనియర్ సిటిజన్స్ నుంచి దోచుకుంటున్నారని అన్నారు. బ్యాంకు అధికారుల మంటూ చెప్పి ఓపి నంబర్లు అడిగి మోసాలకు పాల్పడుతున్నారన్నారు. కొత్త నెంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినా, మెసేజ్ వచ్చినా రెస్పాండ్ కాకూడదన్నారు. వ్యక్తిగత వివరాలు, ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ ,ఏటీఎం సమాచారాన్ని ఎవరికీ షేర్ చేయరాదని అన్నారు. ఎవరైనా పోలీసులమని చెబితే భయపడకుండా వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే బాధితులు వెంటనే డయల్ 112 లేదా సైబర్ పోలీసుల డయల్ 1930 కు సమాచారం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా బంగారం ధర రోజు రోజుకి విపరీతంగా పెరుగుతున్నందున ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ మరింత అప్రమత్తంగా ఉండాలని పెద్దిరాజు తెలిపారు. ఆర్గనైజేషన్ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతతో ఆటలాడితే వదిలేదే లేదు--ఎమ్మెల్యే పంతం నానాజీ.



కాకినాడ, ఫిబ్రవరి 1 (నిజం ప్రతినిధి):తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారంలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదం ఇప్పుడు సిబిఐ ఛార్జ్‌షీట్ ద్వారా బట్టబయలైందని, దీని నుంచి తప్పించుకోవడానికి అంబటి రాంబాబు కొత్త డ్రామాలు ఆడుతున్నారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వైసీపీ పార్టీ నేతల పై మండి పడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీకి సరఫరా అయిన నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని సిబిఐ చెప్పిందంటూ వైసీపీ నేతలు సంబరాలు చేసుకోవడాన్ని నానాజీ తప్పుబట్టారు."అసలు పాలు, వెన్న అనే ఆనవాళ్లే లేని సింథటిక్ నెయ్యిని సరఫరా చేసి, కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. సుమారు 250 కోట్ల రూపాయల విలువైన కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేయడం మహాపాపం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.గుంటూరులో టిడిపి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో అంబటి రాంబాబు సృష్టించిన గొడవను నానాజీ తీవ్రంగా ఖండించారు. చేసిన తప్పులు బయటపడుతున్నాయనే భయంతోనే అంబటి ఇలాంటి "డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిపై అసభ్య పదజాలం వాడటం అంబటి అహంకారానికి నిదర్శనమని, దీనికి తగిన శాస్తి జరుగుతుందని, ప్రజలు నేడు ఆ మహా పాత్ములులని శిక్షించాలని కోరుకుంటున్నారని అదే కూటమి ప్రభుత్వం చేయ బోతుందని హెచ్చరించారు.తిరుమల ప్రతిష్టను గంగలో కలిపిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని పంతం నానాజీ స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు తయారీలో స్వచ్ఛమైన నెయ్యికి బదులుగా, యానిమల్ ఫ్యాట్ (జంతువుల కొవ్వు) కలిసిన సింథటిక్ పదార్థాలతో కూడిన నెయ్యిని వాడటం అత్యంత హేయమైన చర్య అని బాబి విమర్శించారు. దేవుడి ప్రసాదాన్ని కూడా రాజకీయం చేసి అపవిత్రం చేయడం వారి పతనానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్య పదజాలంతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు తీరును బాబి తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, తప్పును సరిదిద్దుకోవాల్సింది పోయి.. వ్యక్తిగత దూషణలకు దిగడం అంబటి రాంబాబు అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.హిందూ ధర్మాన్ని, భక్తుల నమ్మకాన్ని హేళన చేస్తూ, ముఖ్యమంత్రిని దూషిస్తున్న ఇలాంటి నేతలపై ప్రభుత్వం తక్షణమే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులపై మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన



మహబూబాబాద్, జనవరి, 01,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు బీఆర్ఎస్ శ్రేణులు1000 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర చేపట్టి దహనం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్‌పై రాజకీయ కక్షతోనే సిట్ నోటీసులు జారీ చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఈ చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్లు హాజరయ్యారు. బీఆర్ఎస్ నాయకులుబీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు యళ్ళ మురళీధర్ రెడ్డి,పర్కాల శ్రీనివాస్ రెడ్డి,భూక్య నెహ్రూ నాయక్,నాయని రంజిత్,సుధగాని మురళీ గౌడ్,లూనావత్ అశోక్ నాయక్,తెల్ల శ్రీనివాస్,ఎండి ఫారీద్,బుర్లా ప్రభాకర్ గౌడ్,మహబూబ్ పాషా,పళ్ళ రామచంద్ర రెడ్డి,పొన్నాల యుగేందర్,షకీల్, జాన్నే నవీన్,ఎండి రాఫీక్,మానాది రాజేష్,తూము యశ్వంత్,జాకీర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కెసిఆర్ మీద కుట్రపూరిత కేసులు

**- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**
**- నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అభిలాష్ రావు రంగినేని**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 01 (నిజం చెపుతాం)తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కుట్ర పూరిత కేసులకు నిరసనగా



కొత్తకోట మున్సిపాలిటీలో భారీ ర్యాలీ..కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి నాయకత్వంలో కేసీఆర్ మీద అక్రమ కేసు విచారణకు నిరసనగా భారీ ర్యాలీ, రాస్త రోకో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ అభిలాష్ రంగినేని.

# ఆర్.టి.సి రిటైర్డ్ ఉద్యోగికి వాకిటి సన్మానం

**- మాజీ మున్సిపల్ చైర్మన్ వాకిటి శ్రీధర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 01 (నిజం చెపుతాం) ఆర్.టి.సి మెకానికల్ సూపర్ వైజర్ శ్రీనివాసులు పదవి విరమణ పొందిన సందర్భంగా విజయలక్ష్మి శ్రీనివాసులు దంపతులను వాకిటి. శ్రీధర్ ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఆర్.టి.సి సోదరుల అభిమానంతో రాజకీయాలలో రాణించానని వారి ప్రేమ ఇదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షించారు.శ్రీనివాసులు శేష జీవితం ప్రజాసేవలో గడపాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 01 (నిజం చెపుతాం)మున్సిపాలిటీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.మున్సిపాలిటీ ఎన్నికలు పూర్తయి, కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులు ఇచ్చేందుకు ఎవరూ రావొద్దని తెలిపారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే





**- ఇంటింటి ప్రచారం చేపట్టిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**
**- ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన మహిళలు**
**- 22వ వార్డు 6వార్డు అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు**
**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 01 (నిజం చెపుతాం)మంగళ హారతులతో డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగత సుమాంజలులు పలికిన స్థానికులు పుర ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం వనపర్తి పట్టణంలోని 22 వ వార్డు,6వ వార్డుల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేపట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారానికి తమ వార్డు కు వచ్చిన ఎమ్మెల్యేకు ఆయా వార్డులలోని మహిళలు, పెద్దలు యువకులు డప్పు వాయిద్యాలతో, మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించి 22 వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న చీర్ల సత్యం గారిని, 6 వ వార్డు లోనూ హస్తం గుర్తుపై తమ విలువైన ఓటును వేసి అఖండ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో వనపర్తి పట్టణం పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ఆలయంలో పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధి చెందుతుందని పట్టణంలో ఇప్పటికే 100 కోట్ల పనులు చేపట్టి ప్రతి గల్లీలో సిసి రోడ్ల నిర్మాణం మురుగు కాలువల నిర్మాణం చేపట్టేమన్నారు.ప్రతి వార్డులో కమ్యూనిటీ హాల్స్ ప్రత్యేక వీధి దీపాలు ఏర్పాటు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, సన్న బియ్యం ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులు మహిళలకు చిత్త ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సమైక్య భవనాల నిర్మాణం, మహిళల ఆర్థిక సోవాలమ్మ కోసం క్యాంటీన్లో ఏర్పాటు, కుట్టు మిషన్ల పంపిణీ, మహిళను గౌరవించుకునే విధంగా ఇందిరమ్మ చీరల పంపిణీ లాంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టి నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యం వెన్ను దన్నుగా నిలుస్తుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్దలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల బలోపేతానికి

# పోటీలో ఎవరు..!

**బి ఫామ్ దక్కేది ఎవరికి ,అభ్యర్థుల్లో రాణి స్పష్టత.!**
**నామినేషన్ లో కనబర్చిన జోరు, ప్రచారానికి సైలెంట్.!**
**ప్రధాన పార్టీ అభ్యర్థుల్లో కనబడని ప్రచారం జోరు.!**
**నగర పోరు బరిలో 166 అభ్యర్థులు, పదిమంది స్వతంత్రుల పోటీ.**
**మూడు ప్రధాన పార్టీల నుండి136,అభ్యర్థులు, పార్టీ గుర్తింపు ఎవరికో,!?**
**మంగళవారం నాటికి తేలనున్న అసలైన అభ్యర్థుల జాబితా.**
**ఓటర్లు క్ మాత్రం, స్వతంత్ర అభ్యర్థులు మినహా స్పష్టత లేని స్థితి.**

భూపాలపల్లి,ఫిబ్రవరి 1 (నిజం న్యూస్)

రెండవ సాధారణ నగర పంచాయతీ ఎన్నికల ప్రారంభం, నామినేషన్ల సమర్పణ సమాప్తం, తోపాటు నామినేషన్ల పరిశీలన సమయం కూడా పూర్తయి, అర్హులైన నామినేషన్ల వివరాలను, అందించడం కూడా జరిగింది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో, 30 వార్డులలో, 166 అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలపడం జరిగింది. జిల్లా కేంద్రంలో ప్రధాన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు, 136 పోటీలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులు మినహా, ప్రధాన పార్టీ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు కానీ, బి ఫాం, ఎవరికి దక్కుతుంది అనేది ప్రశ్నార్థకంగా మారింది. నామినేషన్ పెద్ద మొత్తంలో దాఖలు చేశారు కానీ చివరికి పోటీలో ఎవరు అనేది, అభ్యర్థులు తేల్చలేని పరిస్థితి లో ఉన్నట్లు సమాచారం, ఇలాంటి క్రమంలో జిల్లా కేంద్ర ఓటర్లు మాత్రం "పోటీలో ఎవరు" అనేది చెప్పండి అంటూ ఓటర్లే చెప్పుకుంటున్నారని సమాచారం.

### బి ఫామ్ దక్కేది ఎవరికి ,అభ్యర్థుల్లో రాణి స్పష్టత.!

రాష్ట్ర ఎన్నికల సంఘం నగర పంచాయతీ ఎన్నికల ప్రక్రియ,కు నగర మోగించి ఎన్నికల షెడ్యూల్ విడుదల కాక ముందు నుండి, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న, ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు, తమ పలుకుబడితో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయినప్పటినుండి మూడు రోజులు, 30




వార్డుల్లో, ప్రధాన పార్టీల కు సంబంధించి,అధికార ప్రతిపక్ష పార్టీలతో పాటు ఇతర జాతీయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు, కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ భజప, మూడు ప్రధాన పార్టీలకు సంబంధించి 136 నామినేషన్ పత్రాలు దాఖలు కావడం జరిగింది, ఒక్కొక్క వార్డుకు అధికార ప్రధాన ప్రతిపక్షం, రెండు నుండి మూడు నామినేషన్ పత్రాలు చేయడం జరిగింది. తమకు పార్టీ సానుభూతి ఉందని పార్టీలకు పనిచేశామని, పార్టీ తమకు మద్దతు ఇస్తుందని, ఆశాభావులు నామినేషన్ లలో జోరును కనబరుస్తూ పెద్ద మొత్తంలో నామినేషన్లు అందించారు, కానీ పార్టీలపై ఆశాభావులకు నమ్మకం ఉంది, తమకు పార్టీ బలపరుస్తుందని కానీ పార్టీలు మాత్రం ఎవరికి బలపరుస్తారు అనేది, సందిగ్ధమైన పరిస్థితి నెలకొల్పి ఉ ఒడడంతో, నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అభ్యర్థుల్లో సైతం, పార్టీ తమకు బలపరుస్తుందన్న స్పష్టత కనబడడం లేదని అలాంటి సంకేతాలు వ్యక్తం అవుతున్నట్లు అభ్యర్థులు, తమ దగ్గరి సన్నిహితుల వద్ద చర్చించుకుంటున్నట్లు సమాచారం.

### నామినేషన్ లో కనబర్చిన జోరు, ప్రచారానికి సైలెంట్.!..

28 ఎన్నికల నోటిఫికేషన్ కి ముందు నుండి ప్రధాన పార్టీ అభ్యర్థులుగా అనేక ఆశాభావులు, తమకున్న పలుకుబడి ప్రదర్శించడంలో, సఫలీకృతులు అయ్యారని చెప్పవచ్చు. ఎంతో అట్టాసంగా, ప్రధాన పార్టీల పేరుతో నామినేషన్ పత్రాలు దాఖలు చేసి, తమకు పార్టీ అండ ఉందని, చెప్పుకొచ్చిన అభ్యర్థులు, నామినేషన్ సమయం పూర్తయి, పత్రాల పరిశీలన సమయం దాటి చివరికి, నామినేషన్ పత్రాల ఉపసంహరణ, తేదీ సమీపిస్తున్న క్రమంలో, అభ్యర్థుల్లో మాత్రం ఫలానా పార్టీ అభ్యర్థి ఫలానా వార్డు లో పోటీ చేస్తున్నానని, ఓటర్ల ముందు ప్రచారం చేసుకొనుటకు, అభ్యర్థులు ఇంకా స్పష్టత రాకపోవడం, నామినేషన్ పత్రాల సమర్పరులు చూపెట్టిన ఉత్సాహం, ప్రచారానికి వచ్చే వరకు అంతా సైలెంట్ గా మారింది. ప్రధాన పార్టీ అభ్యర్థులు పెద్ద మొత్తంలో పత్రాలు దాఖలు చేశారు కానీ, వార్డుల్లోని ఓటర్ల వద్ద ఎవరు కూడా ఫలానా పార్టీ వ్యక్తులమని ఇప్పటికీ ప్రచారానికి రాకపోవడం, ఓటర్ మహాశయుల్లో కూడా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరు అనేది తేల్చుకోలేని పరిస్థితి నెలకొల్పింది.

### నగర పోరు బరిలో 166 అభ్యర్థులు, పదిమంది స్వతంత్రుల పోటీ...

భూపాలపల్లి జిల్లా కేంద్ర నగర పంచాయతీ పోరు లో పెద్ద మొత్తంలో అభ్యర్థులు, పోటీ కొరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే, చివరికి 166 అభ్యర్థుల, నామినేషన్ పత్రాలను చెల్లుబాటు తో అభ్యర్థులు పోటీలో ఉ ఒడడం జరిగింది. వీటిలో స్వతంత్ర అభ్యర్థులు 18 వార్డులకు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా చివరికి ఏడు వార్డుల్లో 10 నామినేషన్ పత్రాలు అభ్యర్థులు పోటీ చేయనున్నారు, మరోవైపు మూడు ప్రధాన పార్టీలకు సంబంధించి 136 అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, పార్టీ బీఫామ్ ఎవరికి అందిస్తుందోనని, పార్టీ గుర్తుతో ప్రజల్లో ఏ అభ్యర్థి వస్తాడో, తెలువకపోవడంతో అటు అభ్యర్థులతో పాటు ఇటు ఓటర్లు కూడా, వెచి చూస్తున్నారు. ఇక స్వతంత్ర అభ్యర్థులు మాత్రం తమ ప్రచార జోరులు, నామినేషన్ పత్రాలు దాఖలు తోనే కొనసాగించడం విశేషం. నగర ఓటర్లు సైతం ప్రధాన పార్టీలకు చెందిన కొందరు వ్యక్తుల కు వారి యొక్క సేవ కార్యక్రమాలను పరిగణంలోకి తీసుకొని, ఆశీర్వదించాలి అనుకునే ఆలోచనలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ మరోవైపు ఆ వ్యక్తులకు పార్టీ ఆశీర్వాదం దొరుకుతుందో లేదో అనేది ఓటర్లలో సైతం, టెన్షన్ వాతావరణాన్ని సృష్టిస్తుంది.

### మంగళవారం నాటికి తేలనున్న అసలైన అభ్యర్థుల జాబితా...

నామినేషన్ పత్రాల దాఖలుతో ప్రారంభమై పత్రాల, అర్హులైన నామినేషన్ పత్రాల జాబితా ఇప్పటికీ వెలుబడడం, మూడవ తేదీ మంగళవారం నాటికి నామినేషన్ల ఉపసంహరణ, పోటీ అభ్యర్థుల జాబితా కొరకు రెండు రోజుల సమయం మాత్రమే ఉంది, ప్రధాన పార్టీ అభ్యర్థులు, ఎవరికి పార్టీ బీఫామ్ దక్కుతుందో అనేది, అదే రోజు స్పష్టత రానుంది, నామినేషన్ల ఉపసంహరణ పూర్తయిన తర్వాత అసలు సిసలైన పోటీ అభ్యర్థులు, తెరపైకి రావడం జరుగుతుంది. కానీ ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థులు తమ దూకుడు ప్రదర్శిస్తూ జిల్లా ఓటర్ల వద్ద, తమకు ఆశీర్వదించాలని, నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కొరకు పాటుపడతామని జోరుగా ప్రచారం చేసుకోవడం జరుగుతుంది. ప్రధాన పార్టీ అభ్యర్థుల జాబితా, మంగళవారం నాటికి తెరపైకి రావడం ఆయా పార్టీల ఓటు బ్యాంకు, పార్టీలు బలపరిచిన వ్యక్తులు దక్కించుకుంటారు కానీ, కేవలం ఏడు రోజుల సమయం మాత్రమే పార్టీ అభ్యర్థుల వద్ద ప్రచారానికి ఉండబోతుంది, ప్రధాన పార్టీ అభ్యర్థులు ప్రచారంలో తమ దూకుడు ప్రయత్నించి, ఓటర్లు తమ వైపు తిప్పుకుంటారా అనేది వేచి చూడాలి.

# సమస్యలతో స్వాగతం పలికిన సర్పంచ్ కొత్త జ్యోతి పాండు గౌడ్

**- స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**



మాడ్గుల ఫిబ్రవరి 01(నిజం చెపుతాం) :మాడ్గుల మండలంలోని నర్సాయపల్లి గ్రామాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ కొత్త జ్యోతి పాండు గౌడ్ సమస్యలతో స్వాగతం పలికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి గ్రామంలో నెలకొన్న సమస్యలపై విన్నవించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే నిర్మాణంలో ఉన్న పాఠశాల అదనపు గదులను,అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని,అంతర్గత డ్రైనేజీ లేక మొరుగునీరు రోడ్లపై నిలుస్తుందని సమస్యలను గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా స్పందించి సంబంధిత అధికారులను గ్రామంలో పర్యటించి సమస్యలు లేకుండా పరిష్కరించాలని చరవాని ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సర్పంచి కొత్త జ్యోతి పాండు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ బారి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# 12 ఫిబ్రవరి న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు

**- బండపల్లి శివరాములు**



వంగూర్ ఫిబ్రవరి1(నిజం చెబుతాం )నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని కోనేటిపురం గ్రామంలో ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శివరాములు గ్రామ సర్పంచ్ పానుగంటి బాలయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు దొడ్డి సైదులు ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అంజమ్మ, రేషన్ షాప్ డీలర్ శ్రీనివాసులు , నిర్మాణ కార్మికులు కార్మికులు వెంకటయ్య, స్వామి ,మైసయ్య లక్ష్మీదేవి ,రాములమ్మ తదితరులు ఉన్నారు.

# ఆత్మగౌరవం పేరుతో ఆందోళనలు చేయడం బిఆర్ఎస్ నాయకులకు తగునా

**- రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్...**



మాడ్గుల ఫిబ్రవరి 01 (నిజం చెపుతాం):నేడు ఆత్మగౌరవం అని గొంతు చించుకుంటున్న బిఆర్ఎస్ నాయకులకు తెలంగాణ అమరవీరులకు, ఉద్యమ నాయకులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసినప్పుడు వారికి గుర్తుకు రాలేదా అని రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అధినేత పెద్దాయన అన్యాయం చేసిన నాడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? తెలంగాణ సాంస్కృతిక చిహ్నం గద్దరన్నకు అపాయింట్ మెంట్ ఇవ్వకుండా రెండు గంటలు ఎర్రటి ఎండలో గడీ ముందు పడిగాపులు గాయించినప్పుడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీని అపాయింట్ మెంట్ లేదని గడీ గేటు దగ్గర నుండే కానిస్టేబుళ్లు తరిమేసిన నాడు ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా!? ఈటెల రాజేందర్ లాంటి బలమైన బీసీ నాయకులను కేబినెట్ మంత్రిని దొర దర్శనం భాగ్యం లేదు అని గడీ గేటు దగ్గర నుండే వెనక్కు పంపేసిన నాడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!?

జేఏసీ ఛైర్మన్ గా, కల్మషం లేని రాజకీయ లబ్ధి ఆశించని నికార్సైన తెలంగాణ భావజాల ప్రేమికుడైన కోదండరాం సారును అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేయించిన నాడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? తెలంగాణ పేటెంట్ మాదే అని విర్రవీగే మీకు... దొర తన పార్టీ పేరు నుండి తెలంగాణ పదాన్ని తీసి అవతల పారేసిన నాడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? మదమెక్కిన దొర కొడుకు "పిల్లలను నా కోసం కన్నావా!?" అని ఒక పేద తెలంగాణ ఆడబిడ్డను ఎగతాళి చేసిన నాడు మీకు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? ఇప్పటికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని పొందుతున్న మహిళలను పట్టుకుని "బ్రేక్ డ్యాన్సులు చేసుకోండి" అని దొర కొడుకు బలుపు మాటలు మాట్లాడుతుంటే మీకు ఆత్మగౌరవం గుర్తుకు రావడం లేదా!? ఖమ్మం జిల్లాలో గిరిజన రైతులకు బందిపోటు దొంగల కంటే హీనంగా హాత్ కడీలు వేసి, జైలుకు పంపే ముందు తమ కన్న పసిబిడ్డలను ముద్దాడుకునే అవకాశం కూడా ఇవ్వకుండా కర్కశంగా వ్యవహరించిన నాడు మీకు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? కాంట్రాక్టులు, కమీషన్లు ఆంధ్రా దోపిడీ సంస్థలకు కట్టబెడుతున్నప్పుడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? గోదావరి జలాలతో రాయలసీమను రత్నాల సీమ చేస్తానని కేసీఆర్ మాట్లాడిన రోజు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? ఆంధ్రా వాళ్ల కాలిలో ముల్లు గుచ్చుకుంటే తన పంటితో తీస్తానని మీ జాతి"పిత" పెద్దాయన మాట్లాడిన నాడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా!? అని బిఆర్ఎస్ నాయకులను ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేస్తున్నాడు.

# ఓటు ద్వారా కెసిఆర్ మీద అభిమానం చాటుకోవాలి








**- ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు రేవంత్ కొత్త డ్రామాకు తెరలేపుతాడు**
**- మన జిల్లా మనకు కావాలంటే బి.ఆర్.ఎస్ పార్టీకి ఓట్లు వేయాలి**
**- కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయం**
**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**
**- ఎన్నికల ఇన్చార్జ్ స్వామి గౌడ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 01 (నిజం చెపుతాం)

కె.సి.ఆర్ ని విచారణ పేరుతో వేధించడాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో,ధర్నా నిర్వహించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన చేతకాక ప్రజల దృష్టి మరల్చడానికి రెండేళ్లుగా కె.సి.ఆర్ పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని నిరంజన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.వ్యక్తిగతంగా కె.సి.ఆర్ ని వేధిస్తే ప్రజల మద్దతుతో కె.సి.ఆర్ ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తన వెకిలి చేష్టలు మానుకోకపోతే ఇంతకు పదింతల మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.జిల్లాను ముట్టుకుంటే అగ్గిరాజేస్తాం.10ఏండ్ల క్రింద పరిపాలన సౌలభ్యం కోసం కె.సి.ఆర్ వనపర్తి జిల్లా ఏర్పాటు చేసి అభివృద్ధికి తోడుపడితే ఈ తీస్మార్ ఖాన్ వచ్చి మన జిల్లాను రద్దు చేస్తాం అని అంటున్నారని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి జిల్లా ఇచ్చిన బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటువేస్తారోజిల్లా రద్దుచేస్తాం అన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారో ఆలోచించుకోవాలని అన్నారు.రాజ్యాంగం ద్వారా సంక్రమించిన సి.ఎం కి రాష్ట్రంలో శాంతిభద్రతలు,సాంఘిక కార్యకలాపాలు,తీవ్రవాద సమస్య వంటి సమాచారం ఇంటలిజెన్సీ అందజేస్తుందని ఈ మాత్రం అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిలిపి,వెకిలి చేష్టలు చేస్తుందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ విధ్వంస పాలనకు స్వస్థిపలికి కె.సి.ఆర్ సంక్షేమ పాలనకు అండగా నిలవాలని నిరంజన్ రెడ్డి కోరారు.సంక్షేమ చేతకాక సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది.స్వామి గౌడ్మాజీ శాసన మండలి చైర్మన్.అక్రమ కేసులు పెట్టడం మాని మహిళకు 2500,తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉ ద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా పథకాలు అమలు చేయాలని స్వామి గౌడ్ డిమాండ్ చేశారు.రాస్తారోకో కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్స్,బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు, నందిమల్ల అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత



జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

**- బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు**

**- ఆపరేషన్ స్మైల్ --9లో 57 మంది బాలకార్మికుల విముక్తి**

**- ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతంగా నిర్వహించిన బృందాన్ని అభినందించిన ఎస్పీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 01 (నిజం చెపుతాం)

పిల్లల బాల్యం బదులకు అంకితం కావాలని, బాలలు కార్మికులుగా మారకుండా విద్యాబాటలో నడవాలన్నదే ఈ కార్యక్రమ లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్.తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా 01.01.2026 నుండి 31.01.2026 వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే "ఆపరేషన్ స్మైల్ --9 అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సమాజాన్ని పట్టిపీడిస్తున్న తీవ్రమైన సమస్యలలో బాల కార్మిక వ్యవస్థ ఒకటని అన్నారు. 5 నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను కార్మికులుగా పనిచేయించడం వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినట్లేనని స్పష్టం చేశారు. వ్యవసాయం,గనులు, తయారీ, నిర్మాణ రంగం, పరిశ్రమలు, కర్మాగారాలు, హోటళ్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు, బిక్షాటన వంటి అనేక రంగాలలో బాలలు కార్మికులుగా పనిచేస్తుండటం ఆందోళనకరమని తెలిపారు.బాల కార్మికులుగా కొనసాగడం వల్ల పిల్లలు సరైన విద్యకు, ఆరోగ్యానికి, భవిష్యత్తులో ఉన్నత జీవితం గడిపే అవకాశాలకు దూరమవుతున్నారని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యతో పాటు సరైన పోషకాహారం, ఆటలలో చురుకుదనం, తోటి పిల్లలతో పోటీపడే సామర్థ్యం అవసరమని, ఇవన్నీ బాల కార్మిక వ్యవస్థ కారణంగా కోల్పోతున్నారని చెప్పారు. సరైన మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహకారం లేకపోవడం వలన కొంతమంది చిన్నారులు నేరాల వైపు మళ్లే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు.నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నారులే దేశ భవిష్యత్తుకు పునాది అని, అభివృద్ధిలో పరుగులు పెడుతున్న హైటెక్ యుగంలో కూడా బాల కార్మిక వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల కార్మికులు లేని, ఆరోగ్యవంతమైన పిల్లలతో కూడిన సమాజమే నిజమైన అభివృద్ధికి చిహ్నమని అన్నారు. బాల కార్మిక వ్యవస్థకు ప్రధాన కారణాలుగా పేదరికం, నిరక్షరాస్యత, తక్కువ ఆదాయం, కనీస అవసరాలు తీర్చలేని పరిస్థితులను పేర్కొంటూ, ఈ కారణాల వల్ల అనేక కుటుంబాలు తమ పిల్లలను పనుల్లోకి నెట్టివేస్తున్నాయని తెలిపారు.బాల కార్మిక వ్యవస్థ అనే కబంధ హస్తాల నుంచి చిన్నారులను విముక్తి చేయాలనే లక్ష్యంతో 2014 నుండి ప్రతి సంవత్సరం జనవరి నెలలో "ఆపరేషన్ స్మైల్", జూలై నెలలో "ఆపరేషన్ ముస్కాన్" కార్యక్రమాలను పోలీసుశాఖ పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలలను పనిస్థలాల నుంచి రక్షించి పాఠశాలల్లో చేర్చడం, తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల చెంతకు చేర్చడం జరుగుతోందని వివరించారు.ఎవరైనా బాల కార్మికులు కనిపించినా లేదా బాలలు పనిచేస్తున్నట్లు సమాచారం ఉన్నా చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా అత్యవసర నెంబర్ 112కు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజలను కోరారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను వెట్టిచాకిరి, బలవంతపు బిక్షాటన, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు తదితర ప్రదేశాల్లో పని చేయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ -- లో భాగంగా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై 20 కేసులు నమోదు చేసి, 55 మంది బాలలు, 02 మంది బాలికలు -- మొత్తం 58 మంది బాల కార్మికులను రక్షించి విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పోలీస్ శాఖతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ హృదయపూర్వకంగా అభినందించారు.

# బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల మున్సిపల్ లో కాషాయ జెండా ఎగరేసేవిధంగా కృషి చేయాలి.

**- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

ఫిబ్రవరి 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. నిర్మల్ పట్టణంలోని 42 వార్డులకు గాను 40 వార్డులకు అభ్యర్థులను జిల్లా ఎన్నికల ఇంచార్జి బస్వపురం లక్ష్మీ నర్సయ్య ప్రకటించారు. మిగతా అభ్యర్థులను సైతం పూర్తి స్థాయిలో ఈ రోజు ప్రకటించనున్నట్లు తెలిపారు. భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు నిర్మల్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# యూనివర్సిటీ కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు



నేరడిగొండ జనవరి 01 ( నిజం చెపుతాం ప్రతినిధి): ఈరోజు చేయూత ఫౌండేషన్ చైర్మన్ యన్ టి రమణ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ. ఉత్తర తెలంగాణలో అతిపెద్ద జిల్లాల్లో ఒకటైన ఆదిలాబాద్ జిల్లా ఇప్పటికీ ఒక ప్రభుత్వ యూనివర్సిటీ కోసం ఎదురుచూస్తుండటం బాధాకరం. విద్యార్థుల భవిష్యత్తు, ప్రాంతీయ అభివృద్ధి దృష్ట్యా జిల్లాలో తక్షణమే యూనివర్సిటీ స్థాపన చేయాలని జిల్లా ప్రజలు, విద్యార్థి సంఘాలు, యువత గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. ఇది కేవలం ఒక అభ్యర్థన కాదు ఆదిలాబాద్ ప్రజల న్యాయమైన హక్కు. ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు ఈ భారాన్ని భరించలేక తమ కలలను అర్ధాంతరంగా వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో యూనివర్సిటీ ఉంటే ఈ అన్యాయం ఆగిపోతుంది.

యూనివర్సిటీ ఎందుకు అవసరం? -- ప్రజల గళం

విద్య మా హక్కు:

స్థానికంగా డిగ్రీ, పీజీ, పరిశోధన అవకాశాలు అందుబాటులోకి వస్తే గ్రామీణ మరియు గిరిజన విద్యార్థులు కూడా పెద్ద లక్ష్యాలు సాధించే అవకాశం పొందుతారు.

వలసలకు చెక్

విద్య కోసం ఇతర నగరాలకు వెళ్లే పరిస్థితి తగ్గి, తల్లిదండ్రులపై పడే ఆర్థిక భారం తగ్గుతుంది.

ఉద్యోగాలు -- అభివృద్ధికి నాంది

యూనివర్సిటీ ఏర్పడితే వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయి. చిన్న వ్యాపారాలు, అద్దె గృహాలు, రవాణా రంగం వేగంగా అభివృద్ధి చెందుతాయి.

గిరిజన ప్రాంతానికి విద్యా వెలుగు

గిరిజన యువతకు ప్రత్యేక విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోకి వచ్చి సామాజిక మార్పుకు దారి తీస్తాయి. జిల్లా ప్రతిష్ట పెరుగుతుంది: యూనివర్సిటీ ఉన్న ప్రాంతం విద్యా కేంద్రంగా మారి పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఆదిలాబాద్ కూడా ఆ స్థాయికి చేరుకునే సమయం ఆసన్నమైంది.

ప్రభుత్వానికి గట్టి విజ్ఞప్తిఆదిలాబాద్ జిల్లా ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనుకబడింది. ఇక ఆలస్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని యూనివర్సిటీ స్థాపనపై అధికారిక ప్రకటన చేయాలి. ప్రజాప్రతినిధులు పార్టీ భేదాలు పక్కన పెట్టి జిల్లాకు ఈ మహత్తర ప్రాజెక్ట్ తీసుకురావడానికి ఒకే వేదికపైకి రావాలి.

ప్రజలకు పిలుపుయువత, విద్యార్థులు, తల్లిదండ్రులు, సామాజిక సంస్థలు -- అందరూ కలిసి శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ గళాన్ని వినిపించాల్సిన సమయం వచ్చిందన్నారు.

# కోదాడ మునిసిపల్ 31వ వార్డులో గడప గడపకు ప్రచారం

**- ఏర్నేని కుసుమ బాబు.**

**- ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ-**

**- అమూల్యమైన ఓటు ఇవ్వాలని ఓటర్ల కు అభ్యర్థన-**



కోదాడ, ఫిబ్రవరి 01( నిజం చెపుతాం)కోదాడ మునిసిపల్ 31వ వార్డులో అవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యర్నేనీ కుసుమ బాబు మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్లకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు.ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తా అన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా నన్నారు. వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని , ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు.కాగా వార్డు లో ఆమె ప్రచారానికి మంచి స్పందన వస్తుంది.స్థానికులు కుసుమ వెంకట్ రత్నం బాబు తమ వద్దకు వచ్చిందని ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తూ తమ పూర్తి మద్దతు కుసుమ బాబు, ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ లకే నని సానుకూలత వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమన్న జాతర



నేరడిగొండ జనవరి 01 (నిజం చెపుతాం ప్రతినిధి):నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో భీమన్న దేవుడి జాతర గోల్కొండ భీమలింగు ఆధ్వర్యంలో జాతరను నిర్వహిస్తారు. జాతరకు ఒక్కరోజు ముందు భీమన్న దేవుని విగ్రహాలకు రంగు రంగుల బట్టలతో అలంకరించి. ప్రత్యేక పూజలు చేస్తారు. యువకులు భీమన్న దేవుడిని ఎత్తుకొని డప్పు చప్పుల్లతో జై భీమన్న అంటూ నినాదాలు చేస్తూ, ఆడబిడ్డలు పాటలు పాడుతూ, చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామస్తులను చల్లగా చూడాలని పాడిపంటలు బాగా పండాలని ఊరేగింపుగా ఊరిలో గల వీధి వాడల్లో గల సకల దేవతలకు సమ్మక్క,సారలమ్మ,పోచమ్మ, మైసమ్మలకు, హనుమాన్ మందిరంలో గల హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి. బోనాలు సమర్పిస్తారు. నియమనిష్ఠలతో ఉదయం భీమన్న జాతరను ప్రారంభించారు. ఇట్టి భీమన్న జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు. ఇందులో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,అగ్గిమల్ల గోదావరి – లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి,వార్డు సభ్యులు వొర్స. సాయి కిరణ్, జాదవ్ ఆకాష్, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమిరెడ్డి, ఉమేష్, ఉదయ్, నవీన్, రాజేందర్, తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నాగారం ఫిబ్రవరి 01. నిజం చెపుతాం...నాగారం మండల కేంద్రంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974-75 మరియు 1975 -76 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పదవ తరగతి పూర్తి చేసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు.ఆనాటి ఉపాధ్యాయుడు యట్టం రామచంద్రయ్య ను సాలువ, పూల బొకేలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి పూర్వ విద్యార్థులు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కడియం రామచంద్రయ్య గుంటకండ్ల రమేష్ రెడ్డి గుంటకండ్ల ముకుందరెడ్డి పాశం యాదవరెడ్డి మోదుగు ముత్యం రెడ్డి చిట్యాల శుభాదేవి చంద్రకళ శకుంతల సుజాత మోహన్ కృష్ణమాచార్యులు కలీల్ జూలూరు పార్వతమ్మ మనోహర తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ గడప గడపకు ప్రచారం

**- ఎమ్మెల్యే పద్మావతి, ఉత్తమ్ సహకారం తో వార్డు అభివృద్ధి చేస్తా**



కోదాడ, ఫిబ్రవరి 01( నిజం చెపుతాం)కోదాడ మునిసిపల్ 28 వ వార్డుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్ల ను తమ ఓటు వేయాలని అభ్యర్థించారు.ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని మమ్ములను ఆశీర్వదించి ఓటేయాలని అన్నారు రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్నవ్యక్తులమని ,ప్రజాసేవ కోసమేపనిచేస్తున్నామన్నారు.కాగా వార్డు లో తమ ప్రచారానికి మంచి స్పందన వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో హైటెన్షన్.. జోగి రమేశ్ ఇంటికి నిప్పు

విజయవాడ సమీపంలోని కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ నివాసాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముట్టడించాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా భయానక వాతావరణం ఏర్పడింది.టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌పై జోగి రమేశ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ టీడీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. తొలుత ఇంటిపై రాళ్లతో దాడి చేసి, ఆ తర్వాత ఇంటికి నిప్పుపెట్టారు. ఇంటి చుట్టూ ఉన్న వైసీపీ ఫ్లెక్సీలను కూడా దగ్ధం చేశారు. దాడి సమయంలో జోగి రమేశ్ ఇంట్లో లేరు. ఈ ఘటనలో ఇంటి మొదట అంతస్తులో మంటలు ఎగిసిపడ్డాయి.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుండగా, పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని శాంతింపజేసేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే ఇంటికి మాత్రం తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# "ఆరో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ఆదుముల్లా భీమేష్ విస్తృత ప్రచారం"



వెంకటాద్రి పేట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆదుముల్లా భీమేష్ ఆరో వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి, ఓటరు మహాశయులకు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయగా, ఓటర్లు మీకే ఓటు వేసి గెలిపిస్తామని ఆరో వార్డు ప్రజలు తెలిపారు.

# ఇసుక కాంట్రాక్టర్ నుంచి ప్రాణహాని ఉంది కాపాడండి .

**- బాధితుడు సిడి గిరి నరేష్..**



చర్ల,ఫిబ్రవరి 01(నిజం చెపుతాం):చర్ల మండలం కేశవాపురం గ్రామానికి చెందిన కాపుల నాగరాజు అనే ఇసుక వ్యాపారి తనను చంపడానికి ప్రయత్నిస్తున్నాడని తేగడ గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చెయ్యడంతో పాటు మీడియాకు ప్రకటన విడుదల చేశాడు.30-01-2026 తేదిన వీరభద్ర సొసైటీకి చెందిన మహిళలు తనపై దాడి చేశారని, ఇదే విషయమై తాను పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అయితే గత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కాపుల నాగరాజు ముగ్గురు వ్యక్తులతో కలిసి తన ఇంటికి వచ్చి గొంతునులిమి చంపె ప్రయత్నం చేశాడని కేసు వాపసు తీసుకోవాలని విపరీతంగా బెదిరించినట్లు పేర్కొన్నారు.తనకు ఎమ్మెల్యే,ఎంపీ,పోలీస్ అధికారుల అండదండలు ఉన్నాయని నిన్ను ఇసుక లారీతో గుద్దించి చంపేసిన అడిగేవారు ఉండరని హెచ్చరించినట్లు తెలిపారు.అనంతరం తనను ఇంట్లోకి నెట్టి బయట గొళ్ళెం పెట్టి వెళ్లిపోయినట్లు తెలిపారు.ఇంటి పక్కన వారికి ఫోన్ చెయ్యడంతో వచ్చి తలుపు తీశారని తెలిపారు.కేశవాపురం గ్రామానికి చెందిన నాగరాజుకు తేగడలో ఏం పనంటూ ప్రశ్నించారు.అధికారులు స్పందించి అతడు అతడి అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు....3

# హెచ్సిఏ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 14 స్టేట్స్ సెలక్షన్స్



భద్రాచలం ఫిబ్రవరి 01(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం చేతన క్రికెటర్ అకాడమీ కి చెందిన ప్రసన్న కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 స్టేట్ టీం కి సెలెక్ట్ అయ్యారని తెలియజేయుటకు గర్వంగా భావిస్తున్నాము.,వైజాగ్ లో జరగబోయే సౌత్ ఇండియా అండర్ 14 టోర్నమెంట్ లో పాల్గొనబోతున్నాడు.ప్రసన్న కుమార్ ఆర్థికం గా ఎన్నో ఇబ్బందులు పడుతూ పేదరికాన్ని అనుభవిస్తున్న తరుణం లో తనలో ఉన్న ప్రతిభ ను చేతన క్రికెట్ అకాడమీ ప్రధాన కోచ్ చరణ్ తేజ గుర్తించి తనకు అన్నివిధాల ఆర్థిక సహాయం చేస్తూ తనకు కావాల్సిన క్రీడా పరికరాలు సమకూరుస్తూ తన క్యాంపు లోనే ఉచిత కోచింగ్ అందిస్తూ ప్రసన్నకుమారు ని హెచ్ సి ఏ టీం కి సెలెక్ట్ కావటానికి ముఖ్య పాత్ర పోషించడం జరిగింది., ఈ విషయం తెలుసుకున్న పలువురు పెద్దలు ప్రశంసలు అందజేశారు..

# ఎస్ టి ఓ కార్యాలయం లో ఏ టి ఓ విష్ణు రావు పదవీ విరమణ సన్మానోత్సవం



భద్రాచలం ఫిబ్రవరి 01(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని ఎస్ టి ఓ కార్యాలయ ఆవరణలో భద్రాచలం ఎస్ టి ఓ టి సుభద్ర అధ్యక్షతన సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆద్యంతం తానై నిర్వహించినఈసన్మానోత్సవములో ఉభయ జిల్లాలలోని ట్రెజరీ అధికారులు. గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి ఎన్జీవో అధ్యక్షులు డెక్క నర సింహరావు తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బందు వెంకటేశ్వరరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు. స్టేట్ పెన్షనర్స్ భద్రాచలం నాయకులు. జి భూ షణరావు. గ్రీన్ భద్రాద్రి నాయకులు గోళ్ళ భూపతి రావు. భద్రాచలం సబ్ జైలరు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి టి.కొత్తగూడెం డి టి ఓ కార్యాలయ సిబ్బంది మరియు భద్రాచలం ఆఫీసు సిబ్బంది ఉషారాణి. క్రాంతి కుమార్. కొండారెడ్డి. రంజాని. తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ టి ఓ విష్ణు రావు దంపతులకు అనేకమంది శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చాలతో పూలదండలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు గౌరవాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి. ప్రధాన కార్యదర్శి కే ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి.కృష్ణమూర్తి సహ అధ్యక్షులు ఎం హరినాథ్. ఎస్ రాజబాబు.పంపన సత్యనారాయణ.కార్యదర్శి ఐ వి సత్యనారాయణ.ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బి రాజు ఎం కొండలరావు తదితరులు పాల్గొని ఏటీవో విష్ణు రావు దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాకర్ల గ్రామం నుండి బీజేపీ లో చేరిక



ఫిబ్రవరి 1 నిజం చెపుతాం న్యూస్ జూలూరుపాడుజూలూరుపాడు మండల పరిధిలోని

కాకర్ల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణంశెట్టి గోపాలరావు పాతర్లపాటి నవీన్ వాసినేని ఉపేంద్ర జూలూరుపాడు మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు భూక్యా రమేష్ సమక్షంలో కర్నాటి వీరభద్రం చొరవతో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామారావు,ఉపాధ్యక్షుడు బాలకిషన్,యువమోర్చ అధ్యక్షుడు రాంబాబు,గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి కార్యదర్శి బాబూలాల్ సోషల్ మీడియా కన్వీనర్ చరణ్ సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనం చేయనివ్వం





**- మణుగూరు మండల**
**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, సీఎం దిష్టిబొమ్మను తగలబెట్టే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్ స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ప్రతిష్టను దెబ్బతీసేలా కొందరు కావాలనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాజకీయ లబ్ధి కోసం కొందరు అశాంతి సృష్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ పార్టీ గట్టిగా ప్రతిఘటిస్తుందని తెలిపారు.

భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపడితే, పార్టీ శ్రేణులు శాంతియుతంగా అడ్డుకుంటాయని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి చర్యలకు మద్దతు ఇవ్వకుండా చైతన్యవంతులుగా ఉండాలి.

## మీ ఇంటికి నా ఇల్లు ఎంత దూరమో... నా ఇంటికి మీ ఇల్లు అంతే దూరం!: జోగి రమేశ్

“ఏం తప్పు చేశానని నా ఇంటిపై దాడి చేశారు? నా ఇంటిపైకి గంజాయి బ్యాచ్‌ను పంపి పెట్రోల్ బాంబులు వేయిస్తారా?” అంటూ మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “మీ ఇంటికి నా ఇల్లు ఎంత దూరమో, నా ఇంటికి మీ ఇల్లు అంతే దూరం” అని ప్రత్యర్థులను గట్టిగా హెచ్చరించారు. తన నివాసంపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. “ఎప్పుడూ మీరే అధికారంలో ఉంటామని కలలు కంటున్నారేమో. నీ పిల్ల చేష్టలు, క్షణికానందం మానుకో” అని జోగి రమేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులతో భద్రాచలం అభివృద్ధి చేయడమే నా ధ్యేయం.

**- సర్పంచ్ పూనెం కృష్ణ**
**- ముఖ్యఅతిథిగా హాజరై గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన. శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు.**



భద్రాచలం ఫిబ్రవరి 01( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గ్రామపంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు సర్పంచ్ పూనెం కృష్ణ.ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,ముఖ్యఅతిథిగా హాజరై టెంపుల్ ఏరియాలో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజీ పనులకు, సుందరయ్య నగర్ లో 20 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్ పనులకు, పంచాయతీ చెత్త టాక్టర్ల ప్లాట్ ఫార్ములా మరమ్మతుల కోసం,సుమారు 50 లక్షలు అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.భద్రాచలంలో వార్డులలో పేర్కొన ఉన్నటువంటి సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు భద్రాచలం గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా టెంపుల్ ఏరియాలో డ్రైనేజీ నిర్మాణం వలన వర్షాకాలం కలిగే ఇబ్బందుల నుండి ఉపశమనం కలుగుతుందని, భద్రాచలం చివరి ప్రాంతం అయినా సుందరయ్య నగర్ లాంటి నూతన రోడ్ల నిర్మాణంతో అక్కడి ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో.ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై సిట్ వేధింపులకు వ్యతిరేకంగా మణుగూరులో బీఆర్ఎస్ భారీ ధర్నా






**- కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్య తీవ్ర ఉద్రిక్తత**
**- శాంతియుత నిరసనకు కూడా అనుమతి లేదా?'**
**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం,మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సిట్ విచారణ పేరుతో జరుగుతున్న రాజకీయ వేధింపులకు నిరసనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. ఆదివారం మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే సిట్ విచారణను ఆయుధంగా మార్చారని రేగా కాంతారావు ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. సిట్ కాదు... రాజకీయ కక్ష'ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ...“తెలంగాణ ప్రజల కోసం ఉద్యమించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్‌పై అక్రమ కేసులు, నోటీసులు పెట్టి వేధించడం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపే. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్‌పై దాడులు చేస్తోంది” అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా పూర్తి స్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. రైతులకు, యువతకు, మహిళలకు చేసిన వాగ్దానాలు గాలిలో కలిసిపోయాయని ఆరోపించారు.“ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా కాంగ్రెస్ పాలన సాగుతోంది. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అంబేద్కర్ సాక్షిగా చెబుతున్నాను... కాంగ్రెస్ పాలనపై ప్రజలకు తీవ్ర విరక్తి వచ్చింది” అని వ్యాఖ్యానించారు. 'ధర్నా చేసుకునే హక్కు లేదా?' కేసీఆర్‌పై సిట్ విచారణకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలపడానికి ధర్నా చేస్తే, కాంగ్రెస్ నాయకులు, వారి అనుచరులు అడ్డుకోవాలని ప్రయత్నించడం దుర్మార్గమని రేగా ధ్వజమెత్తారు.“ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం నేరమా? ప్రజల కోసం, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు ధర్నా చేసే హక్కు మాకులేదా?” అంటూ కాంగ్రెస్ నాయకులను నిలదీశారు.రాజకీయం రాజకీయం లాగే ఉండాలని, ప్రతీకార రాజకీయాలకు దిగితే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.'ముందుంది ముసళ్ల పండగ' -- రాజకీయ సంకేతాలుకాంగ్రెస్ నాయకులు మితిమీరిన రాజకీయాలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేసిన రేగా కాంతారావు,“కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు... ముందుంది ముసళ్ల పండగ. బీఆర్ఎస్ను అణిచివేయాలన్న ప్రయత్నాలకు ప్రజలే సరైన సమాధానం చెబుతారు” అంటూ రాజకీయ సంకేతాలు ఇచ్చారు.రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పోరాటాలు మరింత ఉధృతం అవుతాయని ఆయన స్పష్టం చేశారు.ఉద్రిక్తత... పోలీసుల జోక్యం ధర్నా జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవాలని ప్రయత్నించడంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మాటల తూటాలు పెరగడంతో పరిస్థితి చేయి దాటేలా మారింది. ఈ క్రమంలో రేగా కాంతారావు తీవ్ర ఆగ్రహానికి లోనై కాంగ్రెస్ కార్యకర్తల వైపు కర్ర ఎత్తారు. దీంతో అక్కడున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం ఎదురెదురుగా నిలిచారు.సమాచారం అందుకున్న వెంటనే అక్కడే ఉన్న సీఐ నాగబాబు అప్రమత్తంగా జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. రేగా చేతిలోని కర్రను లాక్కొని, ఇరువర్గాలను అక్కడి నుంచి చెదరగొట్టారు. పోలీసుల చొరవతో పెద్ద ఎత్తున ఘర్షణ తప్పింది.మణుగూరులో హాట్ టాపిక్‌గా మారిన ఘటనమాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కర్ర ఎత్తిన ఘటన మణుగూరులో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్య ఉద్రిక్తత మరింత పెరిగే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహించుకోవాలి

**- శ్రీ ఫణిగిరి గుట్ట రామస్వామి జాతర**
**- అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం**
**- ఎస్సై బండి మోహన్**



హుజూర్ నగర్,ఫిభ్రవరి1,(నిజం చెపుతాం)హుజూర్ నగర్ పట్టణంలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన శ్రీ ఫణిగిరి గుట్ట రామస్వామి దేవాలయ జాతర ఏర్పాట్లను సీఐ చరమంద రాజు ఆదేశాల మేరకు జాతర ఏర్పాట్లు పరిశీలించినట్లు ఎస్సై బండి మోహన్ తెలిపారు. మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని జనవరి 31 నుండి ఫిబ్రవరి 4 వరకు ఐదు రోజుల పాటు వైభవంగా సాగే ఈ ఉత్సవాల్లో శాంతిభద్రతల నడుమ పోలీసుల పర్యవేక్షణలో జాతర సాగుతుందని ఎస్సై మోహన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక శక్తులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.జాతరలో ఎటువంటి ఆటంకాలు కలిగించినా, భక్తులకు అసౌకర్యం కలిగించినా సహించేది లేదు.. తాట తీస్తాం” అని ఘాటుగా హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.భద్రతా ఏర్పాట్లు ఢ సమన్వయం దేవాదాయ శాఖ ఈవో కొండా రెడ్డికి పలు సూచనలు అందించారు. ప్రస్తుతం పట్టణంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ, భక్తుల రక్షణ కోసం, శాంతిభద్రతల దృష్ట్యా ఎంతటి కఠిన నిర్ణయాలకైనా వెనకాడబోమని ఎస్సై తెలిపారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో తోపులాటలు జరగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును కట్టుదిట్టం చేశారు.